ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కాకినాడ
జిల్లా వార్తలు
శనివారం 2 నవంబరు 2024 | 3



ద్రాక్షారామ భీమేశ్వరాలయం





అంబాజీపేటలో ప్రత్యేక అలంకరణలో వ్యాఘ్రేశ్వరస్వామి

రాజమహేంద్రవరంలో గోదావరి ఘాట్

4లో..

ఆధ్యాత్మిక.. ఆనందం

ఆరనీకుమా ఈ దీపం.. కార్తీక దీపం.. చేర నీ పాద దీపం కర్పూర దీపం.. కార్తీక మాసం అంటే అంత ప్రత్యేకత మరి.. కార్తీక మాసంలో చేసే స్నాన, జప, తప, దాన, వ్రతాలకు అనంతమైన పుణ్యఫలితాలు వస్తాయని కార్తీక పురాణం చెబుతోంది.. అందుకే ఏడాదంతా ఎలా ఉన్నా.. ఆ శివయ్యను ప్రసన్నం చేసుకునేందుకు ఈ నెలంతా ఆధ్యాత్మికత ఆనందకరమైన వాతావరణమే.. కార్తీక మాసం వచ్చిందంటే ఆ సందడే వేరు.. ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగి తేలాల్సిందే.. ఆ శివయ్యను కనులారా చూడాల్సిందే.. దీనికి ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు.. మన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎక్కడా లేనన్ని ప్రధాన శైవ క్షేత్రాలు ఉన్నాయి.. ఒక పక్క పంచారామ క్షేత్రాలు.. సామర్లకోట కుమారరామం.. ద్రాక్షారామ భీమేశ్వరుడు.. మరోపక్క పాదగయ.. ఇంకో పక్క ఏకాదశ రుద్రులు ఇలా చెప్పుకుంటూ పోతే.. ఎన్నెన్నో ప్రముఖ ఆలయాలు ఉన్నాయి.. కార్తీకం అంటే హరిహరులకు ఎంతో ప్రీతికరం.. ఈ మాసంలో అన్నవరంలో చేసే గిరి ప్రదక్షిణ ప్రత్యేకమే.. కార్తీక దీపాలు వదిలేందుకు వచ్చే భక్తులతో గోదావరి ఘాట్లు కళకళలాడతాయి. హరోం..హర.. హరహర మహాదేవ శంభో శంకర.. నినాదాలతో మారుమ్రోగుతాయి.. ఈ క్షేత్రాలన్నీ చూడగలమా అంటారా.. ఎందుకు చూడలేరు.. ఆర్టీసీ నుంచి ప్రత్యేక దర్శనయాత్రలు ఉన్నాయి.. ఇక్కడి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు.. ఇంతేనా అంటే.. ఇక కుటుంబీకులతో సరదాగా గడిపే వన భోజనాలకు ఈ మాసమే అనుకూలం.. అందుకే ఈ నెలంతా ఆధ్యాత్మికం.. ఆనందం..



సామర్లకోట భీమేశ్వరాలయంలో..

నెలంతా.. ఆకాశదీపం

అన్నవరం/సామర్లకోట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తీక మాస ప్రారంభసూచికగా శుక్రవారం రాత్రి పాడ్యమి తిథి తగలడంతో సత్యదేవుడి సన్నిధిలో ఆకాశదీపం ఏర్పాటు చేశారు. అనివేటి మండపంలో ప్రత్యేక పూజలు చేసి నలుదిక్కులా దర్శించేలా నాలుగు దీపాలను ఏర్పాటు చేసి ప్రత్యేక తాళ్లతో ధ్వజస్తంభం పైభాగంలో ఏర్పాటుచేశారు. సామర్లకోట కుమారరామంలో కూడా ఆకాశదీపం ఏర్పాటు చేశారు. కార్తీక మాసం నెలరోజులూ ఈ ఆకాశదీపం వెలుగుతూ ఉంటుంది. భక్తులు ఆకాశదీపం దర్శించుకుంటే జీవితంలో చీకట్లు తొలగి ఆయురారోగ్యాలతో ఉంటారని పండితులు పేర్కొన్నారు.

అన్నవరంలో..

దీపావళి రోజు.. దారుణం!





రక్తపుమడుగులో బత్తుల చిన్నయ్య, బత్తుల రాజు, బత్తుల రమేష్ మృతదేహాలు

- కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాకలో ముగ్గురు దారుణ హత్య
- గ్రామస్తులను వణికించిన హత్యోదంతం
- కత్తులతో నరికి.. గునపాలతో పొడిచి రాడ్లతో విచక్షణారహితంగా దాడి
- మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు
- దారుణంగా హత్య చేసి మృతదేహాలను బైక్‌లతో తొక్కించిన నిందితులు
- హత్యలకు పాల్పడింది ఇంటి ఎదురుగా ఉన్న మరో కుటుంబమే
- ఐదుగురు నిందితుల్లో పోలీసుల అదుపులో ముగ్గురు

దీపావళిరోజు దారుణం జరిగింది. ప్రశాంతతకు నిలయంగా ఉండే ఆ పల్లెటూరు ఒక్కసారిగా రక్తంతో తడిచింది. రెండు కుటుంబాల మధ్య మాటల యుద్ధం.. పరిధి దాటి పొడుచుకుని, నరుక్కునే స్థాయికి వెళ్లిపోయింది. విచక్షణా రహితమైన దాడి జరిగింది. దీని పర్యావసానంగా ఒక కుటుంబంలోని ముగ్గురు మరణించగా ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామం ఈ దారుణమైన ఘటనకు వేదికగా మారింది.

పాతకక్షలు, అక్రమ సంబంధ వివాదం నేపథ్యంలో ఒకే కుటుంబంలో ముగ్గురు దారుణహత్యకు గురయ్యారు. హత్య సమయంలో నిందితులు ఈ ముగ్గురినీ కత్తులతో నరికి, గునపాలతో విచక్షణా రహితంగా పొడిచి చంపేశారు. ఒకరి తలనైతే పూర్తిగా తెగనరికారు. ఆనక మృతదేహాలను ద్విచక్ర వాహనాలు ఎక్కి తొక్కించారు. అంతేకాదు ముగ్గురినీ చంపేశాం.. ఇంకా ఎవరొస్తారో రండి అంటూ నిందితులు అరుపులు, కేకలతో బెంబేలెత్తించారు. ఆ తర్వాత నరికేసిన కత్తులను మృతుల చేతుల్లో ఉంచి పరారయ్యారు. దీపావళి అమావాస్య రోజైన గురువారం రాత్రి జరిగిన హత్యోదంతం తీవ్ర కలకలం రేపింది. కాజులూరు మండలం శలపాకలో ఎదురెదురు ఇళ్లల్లో ఉంటున్న రెండు కుటుంబాల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న పాతకక్షలు చివరకు దారుణ హత్య ఘటనతో అందరినీ భీతిల్లేలా చేశాయి. ఘటనలో నిందితులుగా ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని గుర్తించిన పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకోగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.

పూర్తి వివరాలు 5వ పేజీలో...

అర్హులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు

- జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్
- కాకినాడలో దీపం-2 జిల్లాస్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం
- హాజరైన కలెక్టర్, జేసీ, ఎమ్మెల్యేలు నానాజీ, వనమాడి, సత్యప్రభ



మహిళకు ఉచిత గ్యాస్ సిలెండర్‌ను అందజేస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, ఎమ్మెల్యేలు వనమాడి, సత్యప్రభ

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్న దీపం-2 పథకం ప్రతి మహిళల జీవితాల్లో గుర్తుండిపోయే మంచి సందర్భం అని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6లో భాగంగా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్‌సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి దీపం-2 జిల్లాస్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యకళామందిరంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి అమలు చేస్తున్న దీపం-2 పథకం కింద జిల్లాలో 6లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కోసం బియ్యం కార్డు, గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతిఒక్కరినీ లబ్ధిదారుడిగా చేసిందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరి ఆధార్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబరుకు సందేశం వస్తుందన్నారు. తమ సందేహాల నివృత్తికి టోల్‌ఫ్రీ నెంబరు 1967కి జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకునే అద్భుతమైన సూపర్‌సిక్స్‌లోని పథకాలకు రూపకల్పన చేసిందన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో శుక్రవారం నుంచి అక్క చెల్లెమ్మల జీవితాల్లో చీకటి తొలగిపోయి వెలుగు వచ్చిందన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నేడు దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించుకున్నామన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ ఈ దీపావళి మహిళలందరి జీవితాల్లో కాంతిని తీసుకువచ్చిందన్నారు. జేసీ రాహుల్‌మీనా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ పథకానికి సంబంధించి మొదటి సిలిండర్ వచ్చేఏడాది మార్చి 31లోపు బుక్ చేసుకోవాలన్నారు. జిల్లాలో దీపం-2 పథకం కింద అక్టోబర్ 29 నుంచి గ్యాస్ బుకింగ్ ప్రారంభమైందని, గ్యాస్ సిలిండర్ ధరను లబ్ధిదారులు డెలివరీ సమయంలో చెల్లిస్తే ఆ సొమ్ము 48 గంటల వ్యవధిలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు మల్లిబాబు, శ్రీరమణి, తహశీల్దార్ జితేంద్ర పాల్గొన్నారు.

తొలిరోజు బుకింగ్ 1.80లక్షలు

- ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి విశేష స్పందన

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి జిల్లాలో విశేష స్పందన లభించింది. తొలిసారిగా 1.80లక్షల మంది వినియోగదారులు గ్యాస్‌కోసం బుకింగ్ చేసుకున్నారు. రికార్డు స్థాయిలో బుకింగ్స్ చేసుకుని ఔరా అనిపించారు. జిల్లాలో 6లక్షల 92వేల గ్యాస్‌కనెక్షన్లు ఉన్నాయి. దీనిలో 5,11,756 కనెక్షన్లు ఉచితగ్యాస్ సిలిండర్ పథకానికి అర్హులుగా గుర్తించారు. వీరికి ఏడాదికి మూడుసార్లు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేయనున్నారు. దీపం-2పథకంలో ప్రతి నాలుగు నెలలకు ఒకసారి వీరు ఉచితంగా సిలిండర్ పొందవచ్చు. డెలివరీ సమయంలో రూ.876 చెల్లించి లబ్ధిదారులు గ్యాస్ సిలిండర్ పొందాలి. ఆ తర్వాత 48గంటల్లో సొమ్ము బ్యాంకు ఖాతాలకు జమవుతుంది. ఆరంచెల్లో ఈ పథకానికి తనిఖీ చేసి లబ్ధిదారులను గుర్తించారు.

తొలిరోజు 93శాతం పింఛన్లు

- జిల్లాలో మొరాయించిన సర్వర్లు
- పలుచోట్ల పింఛన్‌దారుల పడిగాపులు

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పథకం సొమ్ములు తొలిరోజు 93.03శాతం పంపిణీ జరిగింది. మొత్తం రూ.115కోట్ల 63లక్షలకు గాను రూ.107కోట్లు75లక్షలు తొలిరోజు పంపిణీ జరిగింది. జిల్లావ్యాప్తంగా ఉదయం నుంచి సాయంత్రంవరకు సర్వర్లు మొరాయించడంతో పంపిణీ నిలిచిపోయింది. దీంతో వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులు పడిగాపులు కాయలేక అనేక ఇబ్బందులు పడ్డారు. మెయిన్ సర్వర్‌లో సాంకేతికలోపంతో ఈ సమస్య తలెత్తిందని అధికారులు చెబుతున్నారు. మండలాలవారీగా పరిశీలిస్తే.. గండేపల్లి మండలంలో 93శాతం, పెదపూడి 93శాతం, పిఠాపురం అర్బన్ 92శాతం, కాకినాడ అర్బన్ 92శాతం, పిఠాపురం రూరల్ 92శాతం, తొండంగి 92శాతం, కరప 92శాతం, సామర్లకోట 91శాతం, తుని 91 శాతం, ఏలేశ్వరం అర్బన్ 91శాతం, తాళ్లరేవు 90శాతం, పెద్దాపురం 90శాతం, కొత్తపల్లి 90 శాతం పంపిణీ అయ్యింది. కాజులూరు 90శాతం, కాకినాడ రూరల్ 90శాతం, సామర్ల కోట అర్బన్ 90శాతం, కిర్లంపూడి 89శాతం, తుని అర్బన్ 89శాతం, జగ్గంపేట 89శాతం, గొల్లప్రోలు 89శాతం, రౌతులపూడి 89శాతం, శంఖవరం 88శాతం, ఏలేశ్వరం రూరల్ 88 శాతం, ప్రత్తిపాడు 87శాతం, గొల్లప్రోలు అర్బన్ 87శాతం, కోటనందూరు 87శాతం, పెద్దాపురం అర్బన్ 86శాతం పంపిణీ అయ్యింది.

గుంతలు పూడ్చే కార్యక్రమానికి.. నేడు శ్రీకారం

- పాల్గొననున్న జిల్లా కలెక్టరు

పిఠాపురం, నవంబరు1(ఆంధ్రజ్యోతి): రహదారులపై గుంతలన్నింటినీ పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుంచి చేపట్టిన కార్యక్రమాన్ని పిఠాపురంలో కలెక్టరు షాన్‌మోహన్ ప్రారంభించనున్నారు. పిఠాపురం నుంచి కొండెవరం వరకూగల ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై పలుచోట్ల గుంతలు పడి అధ్వానంగా ఉంది. ఈ రహదారిపై గుంతలు పూడ్చేకార్యక్రమాన్ని పట్టణంలోని డ్రైవర్స్‌కాలనీ వద్ద కలెక్టరుతోపాటు కూటమి పార్టీల నేతలు ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఆర్‌అండ్‌బీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిధులు ఇలా..

216వ జాతీయ రహదారి నుంచి చెందుర్తి మీదుగా 16వ జాతీయరహదారి వరకూ గల ఆర్‌అండ్‌బీ రోడ్డు మరమ్మతులకు రూ.40లక్షలు, అమీనాబాదు-కొత్తపల్లి రోడ్డుకు రూ.40లక్షలు, యండపల్లి జంక్షన్-రావికంపాడు వయా నాగులాపల్లి రహదారి రోడ్డుకు రూ.40లక్షలు, చంద్రపాలెం, రావికంపాడు-రమణక్కపేట రోడ్డుకు రూ.12లక్షలు, పిఠాపురం పట్టణ పరిధి, పిఠాపురం-కోలంక రోడ్డు మరమ్మతులకు రూ.21లక్షలు, ఎల్‌ఎన్‌పురం-మల్లాం, విరవాడ రోడ్డు, గొల్లప్రోలు రోడ్డుకు రూ. 10లక్షలు మంజూరయ్యాయి. మరో ఆరు రహదారుల మరమ్మతులకు రూ.1.90కోట్లతో పంపిన ప్రతిపాదనలకు ఆమోదం రావాల్సి ఉంది. స్టేట్ హైవేస్‌గాఉన్న సామర్లకోట-ఉప్పాడ రోడ్డుకు రూ.37 లక్షలు, వాకలపూడి-ఎదటం రోడ్డు, సామర్లకోట రోడ్డుకు రూ.22లక్షలు, గొల్లప్రోలు-రాజుపాలెం రోడ్డు మరమ్మతులకు రూ.13లక్షలు మంజూరయ్యాయి. మరో 4రహదారుల మరమ్మతులకు రూ.85లక్షలతో ప్రతిపాదనలు పంపారు.

మృత్యుంజయులు

ఇద్దరు బాలురను కాపాడిన మత్స్యకారులు 5

డివైడర్‌ను ఢీకొన్న ద్విచక్రవాహనం

- ఆర్టీసీ ఈడీకి తీవ్ర గాయాలు
- తొండంగిలో ఘటన

తొండంగి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ విజయనగరం జోన్ 1 ఈడీ కెఎస్ బ్రహ్మానందరెడ్డికి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. తొండంగి మండలం బెండపూడి శివారు తమ్మయ్యపేట వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రహ్మానందరెడ్డి విజయవాడ నుంచి విజయనగరం యాక్టివా బండిపై హెల్మెట్ ధరించి వెళ్తుండగా నిద్రమత్తులో డివైడర్‌ను బలంగా ఢీకొని ఎగిరి డివైడర్ మధ్య పడిపోయారు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారకస్థితికి చేరుకోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఆయనను 108 వాహనంలో తుని తరలించారు. అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖపట్నం తరలించారు. విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో ఈడీ (పరిపాలన)గా పనిచేసిన ఆయన ఇటీవలే విజయనగరం బదిలీపై వెళ్లినట్టు తెలిసింది. విధుల్లో చేరేందుకు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. విధులలో చేరి తిరిగి అధికారులను కలిసేందుకు వెళ్తూ ప్రమాదం బారిన పడినట్టు పోలీసులు తెలిపారు. తొండంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వర్గీకరణ పేరుతో దళితులను విడదీయాలని చూస్తే ఊరుకోం

- అఖిలభారత మాల సంఘాల జాతీయ చైర్మన్ దేవీప్రసాద్

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను విడదీయాలని చూస్తే ఊరుకునేది లేదని, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని, దీనికోసం ప్రజా ఉద్యమం తీసుకువచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా అఖిల భారత మాల సంఘాల జాతీయ చైర్మన్, మాజీ ఐఆర్‌ఎస్ అధికారి ఉప్పులేటి దేవీప్రసాద్ హెచ్చరించారు. కాకినాడలోని ఆర్‌ఎల్ గ్రాండ్‌లో వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు 59 ఎస్సీ కులాలను విడదీసేలా ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 26న గుంటూరులో మాలగర్జన భారీ ఎత్తున చేపట్టి మాలల సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పండు అశోక్‌కుమార్, దళిత సంఘాల నాయకులు లింగం శివ, ఏనుగుపల్లి కృష్ణ, బత్తిన శామ్యూల్ పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్‌లో ఏసీబీ అధికారులు ప్రత్యక్షం

- టీడీఆర్ బాండ్లపై తనిఖీలు అంటూ గుసగుసలు.. కాదన్న అధికారులు

కార్పొరేషన్(కాకినాడ), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో శుక్రవారం ఏసీబీ అధికారులు దర్శనం ఇచ్చారు. కొంతకాలంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇచ్చిన టీడీఆర్ బాండ్ల విషయంలో పెద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఈ విషయంపై కలెక్టర్‌కు సైతం వినతిపత్రం అందజేశారు. ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఇదే అంశంపై కలెక్టర్, కమిషనర్‌కు వినతి పత్రాలు అందజేసి విచారణ చేయాలని కోరారు. ఈక్రమంలో ఏసీబీ అధికారులు కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో ప్రత్యక్షమవడంతో అందరూ టీడీఆర్ బాండ్ల వ్యవహారంపై తనిఖీలు నిర్వహించడానికి వచ్చారని గుసగుసలు అనిపించాయి. కానీ తాము అందుకు రాలేదని, మామూలుగా వచ్చామంటూ ఏసీబీ సీఐ మీడియాకు బదులిచ్చారు.

చేబ్రోలులో పట్టురైతుల ఆందోళన

- వంటావార్పు, ధర్నా
- పోలీసు బందోబస్తుతో సెరీకల్చర్ డీడీ
- సమస్యలు పరిష్కరించమంటే పోలీసులతో వస్తారా అంటూ ఆగ్రహం

గొల్లప్రోలు రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): గొల్లప్రోలు మండలం చేబ్రోలులో పట్టు రైతులు ఆందోళనకు దిగారు. ధర్నా జరిపి వంటా వార్పు నిర్వహించారు. సమస్యలు పరిష్కరించమని కోరితే పోలీసులతో వస్తారా అంటూ సెరీకల్చర్ డీడీపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

గొల్లప్రోలు మండలం చేబ్రోలు పరిసర గ్రామాల్లోని పట్టురైతులు కర్నాటక రాష్ట్రంలోని రామ్‌నగర్ నుంచి పట్టు గుడ్లు కొనుగోలు చేసి తెచ్చారు. గుడ్ల నుంచి వచ్చిన పురుగులు గూడు కట్టకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఒక్కొక్క రైతుకు రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకూ నష్టపోయారు. నాసిరకం గుడ్ల కారణంగానే తాము తీవ్రంగా నష్టపోయామని, పట్టుపరిశ్రమశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని కొన్నిరోజులుగా పట్టురైతులు ఆరోపిస్తున్నారు. పట్టుపురుగులు గూడు కట్టకపోవడానికి గల కారణాలను గుర్తించాలని, దీని నిమిత్తం శాస్త్రవేత్తలను తీసుకురావాలని కోరినా రెండేళ్లుగా అధికారులు స్పందించకపోవడం, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ చేబ్రోలులోని పట్టుపరిశ్రమల కేంద్రంవద్ద వారు శుక్రవారం ఆందోళనకు దిగారు. ప్రధాన గేటు మూసివేసి ధర్నా చేసి వంటా, వార్పు నిర్వహించారు. అక్కడే భోజనాలు చేశారు.

పోలీసులతో రావడంపై..

రైతుల ఆందోళనతో స్పందించిన జిల్లా పట్టుపరిశ్రమశాఖ డీడీ గీతారాణి పోలీసులతో కలిసి అక్కడకు వచ్చారు. సమస్యలు పరిష్కరించమని కోరితే పోలీసులతో వస్తారా అంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ఉన్నది రైతుల కోసం కాదా అంటూ నిలదీశారు. నాలుగు దశాబ్దాల్లో తొలిసారి పట్టుపరిశ్రమ అధికారి పోలీసులతో వచ్చారని మండిపడ్డారు. ఈ సమయంలో డీడీ గీతారాణి రైతులతో వాగ్వివాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమతో సమావేశమై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఇచ్చిన హామీలను తక్షణం నెరవేర్చాలని, పరిహారం ఇవ్వాలని, కొత్త సీడ్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, సోమవారం లోగా పట్టు శాస్త్రవేత్తలను తీసుకురావాలని రైతులు డిమాండ్ చేశారు. లేకుంటే డిప్యూటీ సీఎం ఇంటి వద్ద ధర్నా నిర్వహిస్తామని, క్రాప్ హాలీడే ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ దశలో గొల్లప్రోలు ఎస్‌ఐ నౌడు రామకృష్ణ అటు డీడీతో, ఇటు రైతులతో చర్చలు జరిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి రైతుల డిమాండ్లు పరిష్కరిస్తామని, పట్టు శాస్త్రవేత్తలను సోమవారం తీసుకువస్తామని డీడీ హామీ ఇవ్వడంతో రైతులు 8గంటలకు పైగా చేసిన ఆందోళన విరమించారు.



చేబ్రోలులోని పట్టు పరిశ్రమల కేంద్రం వద్ద ధర్నా నిర్వహిస్తున్న రైతులు

పిఠాపురంలో టీడీపీ, జనసేన మధ్య వివాదం

మెయిన్‌లో..

- కందువాల ప్రస్తావన తెచ్చిన జనసేన నేత
- అభ్యంతరం వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు
- ఇరువర్గాల మధ్య వాగ్వివాదం, తోపులాటకు ప్రయత్నం
- వైసీపీ కోవర్టుల వల్లే ఈ వివాదం అంటూ వర్మ ఆగ్రహం

లారీ ఢీకొని హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

5

వెనుక నుంచి లారీ ఢీకొని భార్య మృతి

భర్తకు గాయాలు 5

కార్తీకమాసం ఆరంభం. ఈనెలంతా ఒక ఆధ్యాత్మిక యాత్రలా సాగుతుంది. సూర్యోదయంలోపు స్నానాలు.. పూజలు... అభిషేకాలు, దీపారాధనలు, ఉపవాసాలు.. ఎక్కడ చూసినా భక్తి కార్యక్రమాలే కనిపిస్తాయి. మరోవైపు మాలధారణలు, అనేక సంప్రదాయాలు ఆధ్యాత్మికతకు అద్దంపడతాయి. హైటెక్ కాలంలోనూ భక్తజనం క్రమం తప్పకుండా పాటిస్తున్న ఆచార వ్యవహారాలు మరోవైపు. వనభోజనాల సందడి ఇంకోవైపు. శివకేశవులకు ప్రీతికరమైన మాసం కావడంతో దాదాపుగా అన్ని ఆలయాల్లో పూజాధికాలు నిర్వహిస్తారు. నోములు, కార్తీక పౌర్ణమి పర్వదినాల జ్వాలాతోరణం తదితర విశేష కార్యక్రమాలు సరేసరి. అటు మంచుతో కూడిన చల్లని వాతావరణం, మదిని దోచే ప్రకృతి రమణీయత.. ఇటు ఆధ్యాత్మిక తన్మయం కలగలిసిన ఈ కాలానికి శుభోదయం..

పదండి.. కార్తీకం లోకి..

- నేటి నుంచి కార్తీక మాసోత్సవాలు
- పంచారామ క్షేత్రాలు ముస్తాబు
- అన్ని హరిహర క్షేత్రాల్లోనూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- మాలధారణలతో భక్తి పారవశ్యం
- వనభోజనాల సందడే సందడి
- పంచారామాలు, ఏకాదశ రుద్రుల దర్శన యాత్రలకు ప్రత్యేక ఏర్పాట్లు


ద్రాక్షారామ భీమేశ్వరాలయం

పంచారామాలు.. సామర్లకోట, ద్రాక్షారామ ముస్తాబు

ద్రాక్షారామ/సామర్లకోట, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసం మహోత్సవాలకు పంచారామ క్షేత్రాలు సిద్ధమయ్యాయి. ఇందులో ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయం ఇప్పటికే ముస్తాబైంది. స్వయంభువు అయిన భీమేశ్వరస్వామివారు, అష్టాదశ శక్తి పీఠాల్లో ద్వాదశశక్తి పీఠం మాణిక్యాంబ అమ్మవారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో ఇతర ప్రాంతాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా కార్తీక సోమవారాల్లో తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. భీమేశ్వరస్వామికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు నిత్యం చేస్తుంటారు. ఈ మేరకు భీమేశ్వరాలయంలో స్వామివారి దర్శనానికి ఆలయ సహాయ కమిషనరు ఈవో అల్లు వెంకట దుర్గాభవానీ ఏర్పాట్లు పూర్తిచేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి స్వామివారిదర్శనం, అభిషేకాలు ప్రారంభం అవుతాయి. రాత్రి భక్తులు రాకను బట్టి దర్శనం గడువు 12 గంటల వరకు ఉంటుంది. ఇక సామర్లకోట భీమేశ్వరాలయం కార్తీక మాసోత్సవాలకు సిద్ధమైంది. శుక్రవారం రాత్రి వేదపండితులు ఆలయ ధ్వజస్తంభం వద్ద వేద మంత్రోచ్చారణల మధ్య ఆకాశదీప పూజలను ఘనంగా ప్రారంభించారు. శనివారం తెల్లవారు జాము నుంచి తొలి అభిషేక పూజలతో కార్తీక మాసం సంపూర్తిగా ప్రారంభవుతుందని కుమారరామ భీమేశ్వరాలయం అభిషేక పండిట్ వేమూరి సోమేశ్వరశర్మ తెలిపారు.


సామర్లకోట కుమారరామ భీమేశ్వరుడు

వనభోజనంతో పాప విముక్తి..

కార్తీక మాసంలో వనభోజనాలు అది కంగా ఉసిరిచెట్టు కింద సమారాధన చేసి బంధువులు, మిత్రులతో భోజనం చేస్తే ఎంతో మంచి జరుగుతుందని.. ఉసరిక ఉన్న వనంలో భోజనంచేస్తే పాప విముక్తులై విష్ణు లోకానికి వెళ్తారని అనేది భక్తుల నమ్మకం. ఈ మాసంలో తెల్లవారుజామున మహిళలు తెల్లవారుజామునే నిద్రలేవడం, పసుపు రాసుకోవడం, చల్లని నీటితో స్నానం చేయడం, తులసి మొక్కకు నీళ్ల పోసి చుట్టూ ప్రదక్షిణలు చేయడంలాంటివి ఇందుకు ఉపయోగపడతాయి. అల్పాహారం, మధ్యాహ్నం మిత భోజనం, రాత్రికి పండ్లు, పాలు వంటివి తీసుకోవడం, సమష్టిగా వనభోజనాలు చేయడం, ప్రకృతి ఒడిలో సేదతీరడం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.


క్యూలైన్లను పరిశీలిస్తున్న ఈవో రామచంద్రమోహన్

అన్నవరంలో 'గిరిప్రదక్షిణ'

అన్నవరం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కార్తీకం అంటే హరిహరులకు ఎంతో ప్రీతికరం. హరిహరక్షేత్రంగా భక్తకోటి నీరాజనాలు అందుకుంటున్న అన్నవరం పుణ్యక్షేత్రంలో కార్తీకమాసం పురస్కరించుకుని సుమారు 15 లక్షల మంది భక్తులు స్వామివారి సన్నిధికి విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుంటారు. 1.50 లక్షల వ్రతాలు జరుగుతాయి. కార్తీకమాసంలో సత్యదేవుడి గిరిప్రదక్షిణ జరగనుండగా 1.30 లక్షల మంది పాల్గొంటారు. స్వామివారి తెప్పోత్సవానికి 50 వేలమంది విచ్చేస్తారు. దీంతో ఆలయ అధికారులు భక్తుల సౌకర్యాల కల్పనకు రూ.2 కోట్లతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్‌లో సిట్టింగ్, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. రూ.17.50 లక్షలతో ప్రస్తుతం ఉన్న క్యూలైన్‌కు అదనంగా 100 అడుగులు పొడవుతో రెండు వరసల్లో అదనంగా మరో 1200మందికి వీలుగా ఈ క్యూలైన్‌ను నిర్మించినట్టు ఈవో రామచంద్రమోహన్ తెలిపారు. పాడైన ఘాట్‌రోడ్డులో బీటీ రోడ్డుకు రూ.40 లక్షల వ్యయం చేశారు. రూ.12.50 లక్షలతో భక్తులకు ఎండ, వానల నుంచి రక్షణగా వాటర్‌ప్రూఫ్ షామియానాలు సిద్ధంగా ఉంచారు. రూ.39లక్షలతో వివిధ సత్రం గదుల్లో పాడైన పరుపులు, మంచాలు పిల్లోస్ కొత్తవి ఏర్పాటుచేశారు. రూ.3.50 లక్షలతో ప్రకాశ్‌సదన్ వెనుక, వనదుర్గ ఆలయం, గిరిప్రదక్షిణ మార్గాల్లో మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు, రత్నగిరినుంచి సత్యగిరి కొండకు రూ.15లక్షలతో మెట్ల మార్గం ఏర్పాటు రూ.5లక్షల వ్యయంతో తెప్పోత్సవం రోజున హంసవాహనం తీర్చిదిద్దేందుకు, రూ.9.50 లక్షలతో అదనపు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. గిరిప్రదక్షిణ రోజున రూ.3 లక్షలతో భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. సీఆర్వో కార్యాలయం ఎదురుగా 1000మంది బసచేసేందుకు వీలుగా ఉచిత డార్మెటరీ, లాకర్లను సిద్ధంగా ఉంచినట్టు ఈవో తెలిపారు. కార్తీకమాసంలో 14 రోజులు పర్వదినాలుగా గుర్తించగా, ఆయా రోజుల్లో ఒంటి గంట నుంచి వ్రతాలు రెండు గంటల నుంచి సర్వదర్శనాలు ప్రారంభిస్తామని ఈవో తెలిపారు.

పర్వదినాలకు నెలవు!

అమలాపురం రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): శివకేశవులకు బేధం లేదని చెప్పే కార్తీక మాసం శనివారం నుంచి ప్రారంభమవుతుంది. శివకేశవులకు ప్రీతిదాయకమైన మాసంగా చెబుతారు. ఈనెల 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు కార్తీకమాసమని బండారులంకకు చెందిన ప్రముఖ పంచాంగకర్త కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి తెలిపారు. కార్తీకమాసంలో శివుడిని, విష్ణువును ఆరాధిస్తారు. మాసాధిపతి అయిన దామోదరుని పూజించి కేదారేశ్వరుని వ్రతం చేసుకోవడంతోపాటు చిలుకు ద్వాదశి నాడు సాలగ్రామం దానం చేయడం విశేష పుణ్య ఫలితమని చెప్పారు. ఈనెలలో 4, 11, 18, 25 తేదీలు కార్తీక సోమవారం రోజున శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. 15న కార్తీక పౌర్ణమి జరుపుకుంటారు. అట్లతద్ది వాయనాలు తీర్చుకోనివారు కార్తీక సోమవారం, పౌర్ణమి తిథిలో తద్ది వాయనాలు తీర్చుకున్న తరువాత నోము పట్టవచ్చు. ఈనెల 2న భగినీ హస్త భోజనం, 5న నాగుల చవితి, 8న యాజ్ఞవల్క్య మహర్షి జయంతి, 9న గోపాష్టమి, 12న బోధన ఏకాదశి, 13న చిలుకుద్వాదశి-క్షీరాబ్దిపూజ, 14న వైకుంఠ చతుర్దశి, 15న కార్తీక పౌర్ణమి-జ్వాలాతోరణం, 18న సంకష్టహరచతుర్థి, 23న సత్యసాయిబాబా జన్మదినం, 29న మాసశివరాత్రి, డిసెంబరు 1 అమావాస్యతో కార్తీకమాసం పూర్తవుతుంది. ఈమాసంలో చేసే స్నాన, జప, తప, దాన, వ్రతాలకు అనంతమైన పుణ్యఫలితాలు కలగచేస్తాయని కార్తీక పురాణం చెబుతోంది.

వివాహాది శుభ ముహుర్తాలు..

కార్తీకమాసంలో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడతాయి. అదేవిధంగా వివాహాది శుభ ముహుర్తాలు కూడా మెండుగా ఉన్నాయి. ఈ నెలలో 3, 6, 9, 10, 13, 14, 22 తేదీల్లో వివాహాలకు ముహుర్తాలు ఉన్నాయి. ఇక 4, 10, 11, 13, 14, 17, 20, 24 తేదీల్లో శంకుస్థాపనలు, 3, 4, 9, 10, 11, 13, 17, 20, 24, 25 తేదీల్లో గృహ ప్రవేశాలకు మంచి ముహుర్తాలు ఉన్నాయని భీమేశ్వరరావు సిద్ధాంతి తెలిపారు.

దీపారాధన...

శివనామస్మరణ చేస్తూ ఒత్తులను తయారు చేసి రోజుకు ఒకటి చొప్పున మొత్తంగా 365 ఒత్తులతో శివునికి దీపారాధన జరిపితే పుణ్యం లభిస్తుందని శాస్త్రం చెబుతోంది. ఈ మాసంలో ఐదు రోజుల్లో ఏకాదశి నాడు ఉపవాసం, ద్వాదశి నాడు తులసీ వివాహం, వైకుంఠ చతుర్దశినాడు ఉసిరి చెట్టుకింద దీపరాధన చేస్తారు. కార్తీక పౌర్ణమి నాడు 365 ఒత్తులతో దీపారాధన చేస్తారు. విష్ణుమూర్తికి ఇష్టమైన పౌర్ణమి రోజున స్నానాలు ఆచరించి సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తారు.

ఏకాదశ రుద్రుల దర్శనయాత్ర

అంబాజీపేట, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఏకాదశ రుద్రుల శైవక్షేత్రానికి జాతీయస్థాయిలో గుర్తింపు రావడంతో కార్తీకమాసం సందర్భంగా భక్తులు వేల సంఖ్యలో తరలివస్తున్నారు. 450 శతాబ్దాల చరిత్ర కలిగిన జగన్నతోట ప్రభల ఉత్సవానికి 2020లో ప్రధాని మోదీ ఏకాదశ రుద్రుల ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలంటూ అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారంనకు చెందిన శివకేశయూత్ సభ్యులకు లేఖను రాశారు. అలాగే శృంగేరీ పీఠాధిపతి ఏకాదశ రుద్రులపై లేఖను అందించారు. ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన 74వ రిపబ్లిక్ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఏకాదశ రుద్రు ప్రభల శకటం వెళ్లడంతో జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించింది. దీంతో కార్తీకమాసం సందర్భంగా ఏకాదశ రుద్రుల దర్శనానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఏకాదశ రుద్రులు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట, అయినవిల్లి మండలాల్లో కొలువై ఉన్నారు. అంబాజీపేట మండలంలో సుమారు 9 గ్రామాలుండగా అయినవిల్లి, అమలాపురం మండలాలలో నేదునూరు, పాలగుమ్మి గ్రామాలున్నాయి. కార్తీకమాసంతోపాటు ఇతర రోజుల్లో ఏకాదశ రుద్రులను ఒకేరోజు దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమని పండితులు చెబుతారు. వ్యాఘ్రేశ్వరం వ్యాఘ్రేశ్వరస్వామి (విశ్వేశ్వరరుద్రుడు), గంగలకుర్రు అగ్రహారం వీరేశ్వరస్వామి(సర్వేశ్వరరుద్రుడు), నేదునూరు చెన్నమల్లేశ్వరస్వామి(తికాగ్ని కాలరుద్రుడు), కె.పెదపూడి మేనకేశ్వరుడు (మహాదేవ రుద్రుడు), పుల్లేటికుర్రు అభినవ వ్యాఘ్రేశ్వరస్వామి(శ్రీమన్మహాదేవరుద్రుడు), ముక్కామల రాఘవేశ్వరస్వామి(కాలాగ్ని రుద్రుడు), వక్కలంక విశ్వేరస్వామి(త్రిపురాంతక రుద్రుడు), మొసలపల్లి మధుమానాంత భోగేశ్వరస్వామి(నీలకంఠ రుద్రుడు), పాలగుమ్మి చెన్నమల్లేశ్వరుడు(మృత్యుంజయ రుద్రుడు), గంగలకుర్రు చెన్నమల్లేశ్వరస్వామి (సదాశివరుద్రుడు), ఇరుసుమండ ఆనందరామేశ్వరస్వామి (త్ర్యంబకేశ్వర రుద్రుడు)లను దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలమని చెబుతున్నారు.



కొవ్వూరు డిపో నుంచి ప్రత్యేక బస్సులు

ఏకాదశ రుద్రుల దర్శనం కోసం కొవ్వూరు ఆర్టీసీ డిపో ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసింది. గతేడాది కూడా కొవ్వూరు డిపో నుంచి 100 బస్సుల వరకు రావడంతో ఈ ఏడాది దర్శనాల కోసం అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దర్శనాల కోసం సోషల్‌మీడియా ద్వారా ప్రచారం నిర్వహించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అల్పాహారం, విందు ఏర్పాటుచేసేందుకు ఆయా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. నవంబరు 4, 11, 18, 25 తేదీల్లో ప్రత్యేక బస్సులను కొవ్వూరు డిపో నుంచి వస్తాయి.

రాజమహేంద్రిలో ఘాట్లన్నీ రెడీ

రాజమహేంద్రవరం సిటీ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసంలో గోదావరి జిల్లాల ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో కార్తీక స్నానమాచరిస్తారు. రాజమహేంద్రవరంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను నగరపాలక సంస్థ పూర్తిచేశారు. పవిత్రగోదావరి నదీలో కార్తీ స్నానాలచరించే భక్తుల కోసం పది రేవులను సిద్ధం చేశారు. రేవులను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లి రేవుల్లో నీటిలో ఉన్న నాచు, ఇతర వ్యర్థాలను తీసివేశారు. రాజమహేంద్రవరంలో కోటిలింగాల రేవు, చింతాలమ్మఘాట్, పద్మావతి ఘాట్, పుష్కరాలరేవు, టీటీడీ ఘాట్, మార్కండేయఘాట్, శ్రద్ధానంద ఘాట్, పిండాలరేవు, సరస్వతి ఘాట్, గౌతమిఘాట్ తదితర రేవులను భక్తుల స్నానాలకు సిద్ధంచేశారు. రాజమహేంద్రవరం, రూరల్ పరిధిలో ఉన్న 11 రేవులలో పది రేవులు మాత్రమే స్నానాలకు అనుకూలంగా ఉంటాయి వాటిని రెడీచేశారు. రాజమహేంద్రవరంలో స్నానాల రేవుల్లో పనిచేయడానికి నగర పాలక సంస్థ పారిశుధ్యవిభాగంలో అదనంగా 90 మంది కార్మికులను ఏర్పాటుచేశారు. నగర పాలకసంస్థ రెగ్యులర్ కార్మికులతోపాటు అదనంగా వీరు పనిచేస్తారు. రేవులో రెండు షిఫ్టుల విదానంలో కార్మికులు పనిచేస్తారని శానిటరీ సూపర్‌వైజర్ ఇంద్రగంటి శ్రీనివాస్ తెలిపారు.


ఘాట్ల వద్ద సిద్ధమైన దుస్తులు మార్చుకునే గదులు

పాదగయ.. ముస్తాబు

పిఠాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పిఠాపురం పాదగయ క్షేత్రానికి కార్తీకమాసం నెలరోజులపాటు భక్తులు పోటెత్తుతారు. సోమవారాలు, ఏకాదశి, ద్వాదశి, పౌర్ణమి పర్వదినాల్లో ఈ రద్దీ మరింత అధికంగా ఉంటుంది. కార్తీకమాసం తొలిరోజు శనివారం తెల్లవారుజామున రెండు గంటల నుంచి పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి పాడ్యమి దీపాలు వెలిగించడం ద్వారా కార్తీకమాస నోములను భక్తులు ప్రారంభానికి నాంది పలికారు.ఇళ్లవద్ద, ఆలయాల్లో పూజల్లో చేసే భక్తులంతా పాదగయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించడం సంప్రదాయం వస్తోంది. నెల రోజులపాటు పాదగయక్షేత్రంలోని రాజరాజేశ్వరీ సమేత ఉమాకుక్కుటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. ప్రతి నిత్యం స్వయంభూ లింగ మూర్తి అయిన కుక్కుటేశునికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం జరుగుతుంది. అష్టాదశ శక్తిపీఠాల్లో దశమిశక్తి పీఠం అధిష్టాన దేవతైన పుర్తుతికాఅమ్మవారికి, రాజరాజేశ్వరీదేవికి కుంకుమ పూజలు జరుగుతాయి. ఈనెల రోజులూ శనివారం నుంచి డిసెంబరు 1 వరకూ ప్రతి రోజూ తెల్లవారుజామున 4గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ ఆలయం తెరిచి ఉంటుందని ఈవో కాట్నం జగన్మోన శ్రీనివాస్ తెలియజేశారు.



వాడపల్లిలో నరకాసుర వధ

- ఆలయంలో భక్తుల సందడి
- ఆకట్టుకున్న బాణసంచా కాల్పులు


వాడపల్లి వెంకన్న ఆలయంలో నరకాసుర వధ జరుపుతున్న దృశ్యం


వాడపల్లి వెంకన్న ఆలయంలో స్వామివారి పల్లకి మహోత్సవం

ఆత్రేయపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాత్రి నరక చతుర్దశి సందర్భంగా నరకాసుర వధ జరిపారు. నరకాసుర బొమ్మకు నిప్పు పెట్టి దహనం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి పల్లకి మహోత్సవం కన్నుల పండువగా జరిపారు. ఆలయ ఉప కమిషనరు నల్లం సూర్య చక్రధరరావు దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో పండుగలను నిర్వహించారు. బాణసంచా కాల్చి ఆనందోత్సాహాల మధ్య దీపావళిని జరిపారు.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.1.01 లక్షల విరాళం

వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి రావులపాలానికి చెందిన కర్రి చిన్నభద్రారెడ్డి, శైలజ దంపతులు రూ.1,01,116 విరాళం అందించారు. శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,32,461 లభించినట్టు ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

నేడు టీఎన్ఏఐ రాష్ట్ర సమావేశం

జీజీహెచ్(కాకినాడ), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(టీఎన్ఏఐ) రాష్ట్రశాఖ ద్వైవార్షిక సమావేశం శనివారం కాకినాడలో జరగనుంది. అసోసియేషన్ కార్యదర్శి ప్రొఫెసర్ కె.సుశీల మాట్లాడుతూ వివేకానంద పార్క్ సమీపంలోని హోటల్‌లో సదస్సు జరగనుందని, ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ, డీఎంఈ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందులో వక్తల ప్రసంగాలతోపాటు సైంటిఫిక్ పేపర్ల ప్రజెంటేషన్, ఇన్నోవేషన్స్ ఇన్ నర్సింగ్ ప్రాక్టీస్, ఇంపాక్ట్ ఆఫ్ నర్సింగ్ లీడర్స్ తదితర అంశాలపై ప్లీనరీ సెషన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా 2400 మంది నర్సులు హాజరుకానున్నట్లు సుశీల తెలిపారు.

అప్రెంటీస్ శిక్షణకు 8న రాత పరీక్ష

రాజమహేంద్రవరం రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర పేపర్ మిల్స్‌లో అప్రెంటీస్ శిక్షణ కోసం ఐటీఐ అభ్యర్థులకు ఈ నెల 8న రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో రాత పరీక్ష నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ ఎల్ఆర్ఆర్ క్రిష్టన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ట్రేడుల్లో సుమారు 150 ఖాళీలు వున్నాయన్నారు. ఎంపికైన వారికి ఏడాది శిక్షణతో పాటు నెలకు సుమారు రూ.8,500 స్టైఫండ్ ఇస్తారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 7వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తు అందించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. అప్రెంటీస్ ప్రొఫైల్ రిజిస్ట్రేషన్, కాపీ, ఐటీఐ, పదో తరగతి సర్టిఫికెట్స్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ కోరారు.

తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు సీవోవో ఏర్పాటు

ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ

జేఎన్టీయూకే, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూకే అనుబంధ కళాశాలల్లో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థుల బాగోగులు చూసుకునేందుకు మొట్టమొదటి సారిగా కల్చర్ ఆర్ఫన్ అవుట్‌రీచ్(సీవోవో) పేరుతో డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేశామని ఇన్‌ఛార్జి ఉపకులపతి కేవీఎస్‌జీ మురళీకృష్ణ అన్నారు. సీవోవో ఇన్‌ఛార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు అధ్యక్షతన వర్సిటీ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులతో శుక్రవారం ఆన్‌లైన్ సమావేశం జరిపారు. దీనికి వీసీ మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా, రెక్టార్ కేవీ రమణ, రిజిస్ట్రార్ రవీంద్రనాథ్ అతిథులుగా పాల్గొన్నారు. వీసీ మాట్లాడుతూ ఈ డైరెక్టరేట్ దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థలకు రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. ఇప్పటికే అనుబంధ కళాశాలల ద్వారా ఈ కేటగిరీ విద్యార్థుల వివరాలను సేకరించడంతోపాటు సీవోవో డైరెక్టరేట్ ఆధ్వర్యంలో సీవోవో వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేశామన్నారు. త్వరలో అనుబంధ కళాశాలల విద్యార్థులను స్టూడెంట్ ప్రోగ్రామ్ ఎక్స్ఛేంజ్ కింద నేపాల్, తైవాన్‌లకు పంపిస్తామని, దానికి సీవోవో గ్రూపులోని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు. వర్సిటీ పూర్వ విద్యార్థులైన ఐఏఎస్ అధికారులతో సీఆర్టీ తరగతులు, సివిల్స్ సాధనకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇప్పటివరకూ 41 మంది విద్యార్థుల వివరాలు పంపించారని వివరాలు అందజేయని విద్యార్థులు jntukcoo@gmail.com మెయిల్ ఐడీకి త్వరగా పంపించాలని డైరెక్టర్ సాయిబాబు సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు రెజ్లింగ్ క్రీడాకారుల ఎంపిక


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రెజ్లింగ్ క్రీడాకారులు

కాకినాడఅర్బన్, నవంబరు 1: ఉమ్మడి జిల్లా రెజ్లింగ్ క్రీడాకారుల ఎంపిక శుక్రవారం డీఎస్ఏ ప్రాంగణంలో డీఎస్‌డీవో శ్రీనివాస కుమార్ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 30 మంది హాజరవ్వగా 17 మందిని ఎంపిక చేశారు. వీరంతా ఈనెల 9, 10 తేదీల్లో అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారని కోచ్ కనకదుర్గ తెలిపారు. ఫ్రీస్టైల్ ఉమెన్ 50, 53, 57, 59, 65, 72, 76 కిలోల విభాగం, బాలుర ఫ్రీ స్టైల్ 65, 70, 74, 79 కిలోల విభాగం, గ్రీకు, రోమన్, బాలబాలికల 63, 67, 72, 77, 82 కిలోల విభాగాల్లో క్రీడాకారులు ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో రెజ్లింగ్ సంఘ అధ్యక్షుడు ఎలీషాబాబు, కార్యదర్శి రామచంద్రమూర్తి పాల్గొన్నారు.




మంచు కురిసే వేళలో...

శుక్రవారం నుంచి కార్తీకమాసం మొదలవడం, మరోవైపు రాత్రి 10 దాటితే చాలు మంచు దుప్పటి ముసుగేస్తున్నది. ఉదయం 6.30 దాటినా చలితో కూడిన పొగమంచే దర్శనమిస్తోంది. పంట పొలాలు, రహదారుల వెంట శుక్రవారం పొగమంచు ఇలా కమ్మేసింది.

మండపేట, ఆంధ్రజ్యోతి



పాదగయ క్షేత్రంలో
సమాచార కమిషనరు పూజలు

పిఠాపురం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలోని పాదగయ క్షేత్రాన్ని సమాచార కమిషనరు ఉయదభాస్కరరెడ్డి శుక్రవారం రాత్రి సందర్శించారు. సతీమణితో కలిసి కుక్కుటేశ్వర స్వామి, దత్తాత్రేయ స్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికా అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఉదయభాస్కరరెడ్డి దంపతులను ఆలయ కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ శేషవస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.



డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

కోరుకొండ, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లా జగన్నాథపురం పర్యటన కోసం శుక్రవారం మధురపూడి విమానాశ్రయానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం కొణిదల పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ నుంచి విమానంలో మధురపూడి చేరుకున్న ఆయనకు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అలాగే కూటమి ముఖ్య నాయకులు, పలువురు జిల్లా స్థాయి అధికారులు పవన్‌కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక కాన్వాయ్‌లో జగన్నాథపురం వెళ్లారు.

దీపావళి రోజు దారుణం

- కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాకలో ముగ్గురు దారుణ హత్య
- కత్తులతో నరికి.. గునపాలతో పొడిచి రాడ్లతో విచక్షణారహితంగా దాడి
- మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తింపు
- హత్యలకు పాల్పడింది ఇంటి ఎదురుగా ఉన్న మరో కుటుంబమే
- ఐదుగురు నిందితుల్లో పోలీసుల అదుపులో ముగ్గురు

కాకినాడ/కాజులూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాజులూరు మండలం శలపాక గ్రామం గురువారం రాత్రి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. దీపావళి రోజు రాత్రి అందరూ టపాసులు పేల్చి సంబరాల్లో ఉంటే గ్రామం మాత్రం కత్తుల కరాళ నృత్యంతో వణికిపోయింది. ముగ్గురి దారుణ హత్యతో భీతిల్లింది. కాజులూరు మండలం గొల్లపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శలపాకలో గురువారం రాత్రి తొమ్మిది గంటలకు జరిగిన ఈ హత్యోదంతానికి సంబంధించి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలివి.

శలపాక గ్రామంలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన బత్తుల చిన్నయ్య, పొట్లకాయల నాగేశ్వరరావు ఎదురెదురు ఇళ్లల్లో నివాసం ఉంటున్నారు. చిన్నయ్య సోదరుడు రాజు, కుమారుడు రమేష్ ఒకే ఇంట్లో ఉంటున్నారు. చిన్నయ్య రాజు ఇద్దరి భార్యలు ఉపాధి నిమిత్తం గల్ఫ్‌లో ఉంటున్నారు. కాగా నాగేశ్వరరావు భార్య బేబీతో బత్తుల చిన్నయ్యకు వివాహేతర సంబంధం ఉందంటూ గ్రామంలో ప్రచారం జరుగుతోంది. నాగేశ్వరరావును ఉద్దేశించి నీ భార్యను నేను ఉంచుకున్నాను.. నువ్వు చేతకానివాడివిరా.. నువ్వేం చేస్తావు అంటూ నాగేశ్వరరావును తరచూ బత్తుల చిన్నయ్య కుటుంబం వేధిస్తున్నట్టు నాగేశ్వరరావు పలుసార్లు గ్రామపెద్దల దృష్టికి తీసుకువెళ్లాడు. పెద్దలు సర్దిచెప్పినా చిన్నయ్య, ఆయన కుటుంబం మాత్రం తరచూ నాగేశ్వరరావును భార్య విషయంలో సూటిపోటి మాటలతో వేధించేవారు. మూడు రోజుల కిందట కూడా నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి బత్తుల కుటుంబం గొడవ చేసింది. దీంతో నాగేశ్వరరావు కుటుంబం కూడా బత్తుల కుటుంబంతో గొడవకు దిగి మాటమాట అనుకున్నారు. ఈ సమయంలో మళ్లీ చిన్నయ్య కుటుంబ సభ్యులు నాగేశ్వరరావును దూషిస్తూ హేళనగా మాట్లాడారు. ఆయన భార్య బేబీని బత్తుల చిన్నయ్య, బత్తుల రాజు అసభ్యకర పదజాలంతో దూషించారు. మూడు రోజుల కిందట జరిగిన గొడవ సద్దుమణిగిందని అంతా అనుకున్నారు. కానీ గురువారం రాత్రి మళ్లీ రెండు కుటుంబాల మధ్య గొడవ పెరిగింది. ఈ క్రమంలో బత్తుల కుటుంబసభ్యులు నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి బూతులతో విరుచుకుపడ్డారు. దీంతో తీవ్ర ఆగ్రహంతో ఉన్న నాగేశ్వరరావు, ఆయన భార్య బేబీ, కుమారులు బత్తుల కుటుంబ వేధింపులు భరించలేక దాడికి దిగారు. ఇంట్లో ఉన్న కత్తులు, గునపాలు తెచ్చి బత్తుల చిన్నయ్య (42), బత్తుల రాజు (40), చిన్నయ్య కొడుకు బత్తుల రమేష్ (25), బంధువు బత్తుల శ్రీనుపై దాడికి దిగారు.

కరెంటు తీసేసి.. దారుణంగా చంపేసి..

గొడవకు ముందే పథకం ప్రకారం హత్యకు స్కెచ్ వేసినట్టు పోలీసులు చెప్తున్నారు. ఇందులో భాగంగా గొడవకు ముందు ఇంట్లో మారణాయుధాలు సిద్ధం చేయడం, మరో మనిషితో ఇంటి వద్ద విద్యుత్ దీపాలు ఆపేసి చీకటి ఉండేలా ప్లాన్ చేశారు. ఈ క్రమంలో బత్తుల చిన్నయ్య, బత్తుల రాజు, బత్తుల రమేష్



శలపాకలో పోలీసు పహారా

గొడవ పడుతుండగా ఇంట్లోంచి నాగేశ్వరరావు, ఆయన భార్య బేబీ, ఇతర కుటుంబసభ్యులు సుబ్రహ్మణ్యం, దొరబాబు, వినోద్ తదితరులు కత్తులు, గునపాలతో బత్తుల కుటుంబానికి చెందిన నలుగురిపై దాడికి దిగారు. కత్తులతో ఉదరం, ఛాతి, మెడపై నరికేశారు. గునపాలతోనూ విచక్షణారహితంగా పొడిచేశారు. మృతుల్లో ఇద్దరు పారిపోయే ప్రయత్నం చేయగా వెంటాడి వెంటాడి నరికేశారు. గునపాలతో పొడవడంతో బత్తుల చిన్నయ్య, బత్తుల రాజు, బత్తుల రమేష్ ముగ్గురు రక్తపు మడుగులో విలవిల్లాడారు. అదే సమయంలో వీరు ముగ్గురినీ తలపైనా గునపాలతో పొడిచేశారు. వెంట ఉన్న ఇనుపరాడ్లతో తలపై బలంగా దాడి చేశారు. దీంతో ఇద్దరికి మెదడు బయటకు రాగా, కళ్లు ఛిద్రమైపోయాయి. మరొకరి తల పూర్తిగా వేరు పడిపోయింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. అనంతరం మృతదేహాలపైకి ద్విచక్రవాహనాలను ఎక్కించి మరింత నుజ్జునుజ్జు చేశారు. ఆ తర్వాత ఇంకా ఎవరొస్తారో రండి అంటూ నిందితులు అరుపులు, కేకలు వేశారు. చిమ్మచీకటి కావడంతో చుట్టుపక్కల ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రాలేదు. అందరూ భయంగా ఇళ్లలోకి వెళ్లిపోయి తలుపులు వేసేసుకున్నారు. హత్య చేసిన తర్వాత నిందితులు తమ చేతుల్లోని కత్తులను మరణించిన వారి చేతుల్లో ఉంచి పరారయ్యారు. ఆ తర్వాత సమాచారం స్థానిక సర్పంచ్‌కు తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. దాడిలో గాయాలతో తప్పించుకున్న బత్తుల శ్రీనును కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

ఎస్పీ పరిశీలన

విషయం తెలిసిన కాకినాడ ఎస్పీ విక్రాంత్‌పాటిల్ సంఘటనాస్థలానికి వెళ్లి హత్య జరిగిన తీరును పరిశీలించారు. గ్రామంలో అల్లర్లు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాలను కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కాగా హత్య ఘటనపై గొల్లపాలెం ఎస్ఐ మోహన్‌కుమార్ మాట్లాడుతూ... ఈ రెండు కుటుంబాల మధ్య కొన్నేళ్లుగా ఘర్షణ జరుగుతోందన్నారు. నాగేశ్వరరావు భార్య బేబీని చనిపోయిన చిన్నయ్య తరచూ అసభ్య పదజాలంతో దూషిస్తుండడం హత్యకు కారణమని వివరించారు. నిందితులైన నాగేశ్వరరావు, బేబీ, సుబ్రహ్మణ్యంలను అదుపులోకి తీసుకున్నామన్నారు.

ఒకరి తర్వాత ఒకరిని నరికేశారు

మా పెదనాన్నతో నాగేశ్వరరావు కుటుంబం గొడవపెట్టుకుంది. గొడవ సమయంలో నాగేశ్వరరావు, బేబీ మా పెదనాన్నపై కత్తులతో దాడి చేసి చంపేశారు. విషయం తెలిసి వారిని అడ్డుకోవడానికి వెళ్లిన రాజు, రమేష్‌లను కూడా దారుణంగా కత్తులతో నరికేసి గునపాలతో పొడిచేశారు. చనిపోయిన తర్వాత వారిపైకి ద్విచక్రవాహనాలు ఎక్కించి తొక్కించారు. మా వారిని విచక్షణారహితంగా నరికేశారు. కాపాడండి అంటూ వాళ్ల ఆర్తనాదాలు పెట్టారు. రాడ్లు, కత్తులతో ఎక్కడపడితే అక్కడ పొడిచేసి చంపేశారు. గొడవ గురించి తెలిసి వెళ్లిన నన్ను కూడా చంపేస్తామని బెదిరించారు.

-రాజశ్రీ, బత్తుల చిన్నయ్య బంధువు

ముగ్గురూ అక్కడే చనిపోయి కనిపించారు

నాగేశ్వరరావు కుటుంబసభ్యులు బత్తుల కుటుంబీకులను ముగ్గురినీ దారుణంగా హత్య చేసిన తర్వాత స్థానికులు నాకు ఫోన్ చేసి విషయం చెప్పారు. వెంటనే ఎస్ఐకు సమాచారం ఇచ్చాను. నేను సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా ముగ్గురూ అక్కడే చనిపోయి కనిపించారు.

-గనిరాజు, సర్పంచ్, శలపాక

మృత్యు శకటాలు

కాకినాడ జిల్లాలో గురు, శుక్రవారాల్లో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. లారీలు వెనుక నుంచి ఢీకొనడంతోనే ఇవి చోటుచేసుకున్నాయి.

లారీ ఢీకొని
హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం



రామచంద్రరావు (పాత చిత్రం)

సర్పవరం జంక్షన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాకినాడ సర్పవరం జంక్షన్‌లో శుక్రవారం రాత్రి ఒక లారీ బీభత్సం సృష్టించింది. విధుల్లో వున్న హెడ్ కానిస్టేబుల్‌ను పొట్టనపెట్టుకుంది. కాకినాడ రూరల్ రమణయ్యపేట జనచైతన్య కాలనీకి చెందిన ముంగళ్ల రామచంద్రరావు (61) సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో (2688) హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్ నుంచి బైక్‌పై సర్పవరం జంక్షన్ వైపు బయల్దేరాడు. ఈ సమయంలో అచ్చంపేట నుంచి సర్పవరం జంక్షన్ వైపు వెళ్తున్న లారీ వెనకాల నుంచి వచ్చి ఢీకొట్టింది. రామచంద్రరావు బైక్‌పై నుంచి రోడ్డుపై కుడి వైపు పడిపోవడంతో లారీ ఆయన శరీరంపై నుంచి వెళ్లిపోయింది. తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పక్కనే పోలీస్‌స్టేషన్ ఉండటంతో సీఐ బి.పెద్దిరాజు సిబ్బందితో హుటాహుటిన వచ్చి ఆస్పత్రికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. అప్పటికే మృతి చెందడంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. లారీ డ్రైవర్ వేగంగా వెనకాల నుంచి ఢీకొట్టడంతోనే రామచంద్రరావు మృతి చెందాడని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతుడికి భార్య శ్యామల, కుమారుడు విజయశేఖర్, కుమార్తె అరవిందదేవి ఉన్నారు. అప్పటిదాకా పోలీస్‌స్టేషన్‌లో ఉండి కేసు విషయమై తమతో మాట్లాడి బయటకెళ్లిన కొద్ది నిమిషాల వ్యవధిలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సహచర పోలీసులు తెలిపారు. మరో ఏడాదిలో ఉద్యోగ విరమణ చేస్తున్నానని, ప్రభుత్వం వయోపరిమితి పెంచకపోతే ఏడాది కిందటే రిటైరయ్యేవాడినని తరచూ తమతో అనేవారని వారు చెప్పారు.

షాపింగ్‌కు వెళ్లి తిరిగొస్తుండగా...

వెనుక నుంచి లారీ ఢీకొని భార్య మృతి
భర్తకు గాయాలు



స్వర్ణలత (పాత చిత్రం)

గండేపల్లి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన ప్రమాదంలో జగ్గంపేటకు చెందిన స్వర్ణలత (23) మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... స్వర్ణలత భర్త సతీష్‌కుమార్‌తో కలిసి స్కూటీపై పండుగకు షాపింగ్ చేయడానికి వెళ్లింది. తిరుగు ప్రయాణంలో వెనుక నుంచి ఓ ట్యాంకర్ అతి వేగంతో వచ్చి వారి వాహనాన్ని ఢీకొంది. వెనుక కూర్చున్న స్వర్ణలత కింద పడిపోగా ఆమె తలపై నుంచి లారీ వెళ్లిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. భర్త సతీష్ కాలుకి గాయాలయ్యాయి. దీపావళి తమ ఇంట విషాదం మిగిల్చిందని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. స్వర్ణలతకు ఒక కుమార్తె ఉంది. విషయం తెలిసిన ఎస్ఐ శివ నాగబాబు సంఘటనాస్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లైన రెండు నెలలకే...

- వివాహిత బలవన్మరణం
- పుట్టింటి పేరుతోనే అంత్యక్రియలు జరపాలని సూసైడ్ నోట్
- అత్తింటి వేధింపులే కారణమని తండ్రి ఫిర్యాదు
- భర్త, అత్త, మామ అరెస్టు



ప్రత్యూష (పాత చిత్రం)

రాజమహేంద్రవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పెళ్లయిన రెండు నెలలకే ఓ వివాహిత బలవంతంగా ప్రాణాలు తీసుకుంది. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో దీపావళి రోజున జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి.... అమలకంటి వెంకట ప్రసాద్ కాంట్రాక్టరుగా జీవనం సాగిస్తూ రాజమహేంద్రవరం కంబాలచెరువు సమీపంలోని లోలుగు అపార్ట్‌మెంట్‌లో కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కూతురు ప్రత్యూష (26)కు ఆగస్టు 22న పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన కత్తి నాగ సత్య శ్రీనివాసరావు కుమారుడు వంశీ రాధాకృష్ణకు ఇచ్చి వివాహం జరిపించాడు. అతడు చెన్నైలోని చెన్నై పెట్రో కెమికల్స్ (సీపీసీఎల్) లిమిటెడ్ కంపెనీలో చార్టర్డ్ అక్కౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. పెళ్లయిన తర్వాత రెండు రోజులు ఇద్దరూ పాలకొల్లులో ఉన్నారు. తర్వాత అతడు చెన్నై వెళ్లిపోయాడు. అబ్బాయి తల్లిదండ్రులు, ప్రత్యూష తల్లిదండ్రులు ఆమెను తీసుకెళ్లి చెన్నైలో దిగబెట్టారు. వారం తర్వాత ప్రత్యూషను రాధాకృష్ణ తీసుకొచ్చి తమ ఇంటి వద్ద దించేసి వెళ్లిపోయాడని ఫిర్యాదులో ప్రసాద్ పేర్కొన్నారు. తర్వాత ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫలితం లేకపోయిందన్నారు. తమ కూతురిని విచారించగా తన బాధలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతమైందన్నారు. 'హోమియోపతి మెడిసిన్ కోర్సు డిస్‌కంటిన్యూ చేసిన నన్ను ఉద్యోగం చేయాలని బలవంతం చేస్తున్నారు. ఉద్యోగం చేస్తావనే నిన్ను చేసుకున్నాం. రూ.3 కోట్లు కట్నం ఇస్తామన్న సంబంధాలు వదులుకున్నాం. పెళ్లి సమయంలో మీ వాళ్లు ఇస్తానన్న స్థలం అమ్మేసి డబ్బులు తీసుకురా. చెన్నైలో ఫ్లాట్ కొంటాం' అని మానసికంగా వేధిస్తున్నారని చెప్పిందన్నారు. పెళ్లి సమయంలో రూ.5 లక్షలు కట్నం ఇవ్వడంతో పాటు 15 కాసుల బంగారం పెట్టామన్నారు. తాము అల్లుడితో ఫోనులో మాట్లాడడానికి చాలాసార్లు ప్రయత్నించామన్నారు. వినాయక చవితి, దసరాకు రమ్మన్నా ఏదోక సాకు చెప్పేవాడని తెలిపారు. తమ అమ్మాయి భర్తకు ఫోన్ చేస్తే మాట్లాడేవాడు కాదన్నారు. పెళ్లయిన రెండు నెలలకే తన సంసారం ఇలా కావడం, పుట్టింట్లో ఉండిపోవడంపై తీవ్రంగా ఆవేదన చెందడంతో పాటు మానసికంగా కుంగిపోయిందన్నారు. తనకు గుండెపోటు రావడంతో చికిత్స జరిగిందని, అప్పటి నుంచీ ఇంటి దగ్గరే ఉండడంతో తాము నచ్చజెప్తూ వచ్చామన్నారు. అయితే దీపావళి ముందు రోజున బుధవారం రాత్రి తీవ్రంగా ఏడ్చిందన్నారు. తాము సముదాయించామని, కాస్త కుదుట పడిందని అనుకున్నామన్నారు. 11గంటల సమయంలో తన గదిలోకి వెళ్లిపోయిందని చెప్పారు. దీపావళి రోజున ఉదయం ఏడు గంటలకు తన భార్య నాగమణి గది తుడవడం కోసం వెళ్లి చూడగా చున్నీతో ఫ్యానుకు ఉరి వేసుకున్న స్థితిలో ప్రత్యూష కనిపించిందన్నారు. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. తన కూతురు మరణానికి భర్త రాధాకృష్ణ, మామ నాగ సత్య శ్రీనివాస్, అత్త పద్మప్రియ వేధింపులే కారణమని ఫిర్యాదులో తండ్రి పేర్కొన్నారు.

పుట్టింటి పేరుతోనే...

ప్రత్యూష రాసినట్టు భావిస్తున్న మరణ వాంగ్మూలం లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తన అంత్యక్రియలను అత్తవారింటి పేరుతో చేయవద్దని, పుట్టింటి పేరుతోనే చేయాలని అందులో పేర్కొనడం చూస్తే ఆమె ఎంత వేదనకు గురైందోనని స్థానికులు కన్నీరు పెట్టుకున్నారు. కేసును సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేశ్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు. భర్త రాధాకృష్ణ, మామ నాగ సత్య శ్రీనివాస్, అత్త పద్మప్రియలను అరెస్టు చేశారు. శనివారం కోర్టులో హాజరుపరచనున్నారు.

'పోలవరం'పై జగన్
అనవసర రాద్ధాంతం

అభివృద్ధి ఓర్వలేకే ప్రభుత్వంపై ఆరోపణలు: కార్మిక శాఖ మంత్రి సుభాష్



రామచంద్రపురంలో విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం (ద్రాక్షారామ), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుపై మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనవసరపు రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏనాడూ పోలవరం ప్రాజెక్టుపై దృష్టిసారించకుండా కాలయాపన చేశారన్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో రూ.628 కోట్లు ఆదా చేసినట్టు గొప్పలు చెప్పుకుని రూ.2,268 కోట్ల అదనపు భారం మోపారన్నారు. సకాలంలో పనులు చేపట్టకపోవడంతో వేల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. టీడీపీ ప్రభుత్వం రూ.11,762 కోట్లతో 73శాతం పనులు పూర్తి చేయగా జగన్ హయాంలో రూ.4,100 కోట్లతో 3.28 శాతం పనులు మాత్రమే చేశారన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగానే ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయన్నారు. తమ హయాంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వ లేకే జగన్ విషవాయువులు వదులుతున్నారన్నారు. ప్రాజెక్టు తొలిదశను పూర్తి చేసేందుకు రూ.30,436 కోట్లు ఇవ్వడానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆగదన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ ప్రాజెక్టు పూర్తయ్యే వరకు శ్రమిస్తూనే ఉంటారన్నారు. ఇటీవలి ప్రకృతి వైపరీత్యాలు, కార్తీక మాసం కూరగాయల ధరలపై కొంత ప్రభావం చూపిన మాట వాస్తవేమన్నారు. నూనెలు, మినపపప్పు, పెసరపప్పు, చింతపండు ధరలు అదుపులోనే ఉన్నాయన్నారు. నిత్యావసర వస్తువు ధరలపై మాట్లాడేందుకు వైసీపీ నాయకులు చర్చకు సిద్ధమా అన్నారు. నిత్యం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తూ ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

విహారంలో విషాదం

సోకిలేరు వాగు ఉధృతిలో కొట్టుకుపోయి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



మార్చురీలో సాయికృష్ణ మృతదేహం

చింతూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం సోకిలేరు వ్యూ పాయింట్ వద్ద వాగు ఉధృతిలో కొట్టుకపోయి అమినిగడ్డ సాయికృష్ణ (29) మృతి చెందాడు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ ఘటనకు సంబంధించి మృతుడి సోదరుడు రవీంద్ర తెలిపిన వివరాలు ఇలా వున్నాయి... ప్రకాశం జిల్లా కాకుటూరివారిపాలేనికి చెందిన సాయికృష్ణ, నాగసాయి, నాగార్జున, రవీంద్ర, వంశీ హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలు చేస్తున్నారు. వీరిలో వంశీ మినహా మిగిలిన నలుగురూ అన్నదమ్ముల పిల్లలు. వంశీ వీరందరికీ స్నేహితుడు. కాగా దీపావళి సందర్భంగా వచ్చిన సెలవుల నేపథ్యంలో వీరంతా పర్యాటక ప్రదేశాలను సందర్శించాలనుకున్నారు. ఈ క్రమంలో మూడు ద్విచక్ర వాహనాలపై హైదరాబాద్ నుంచి ఈ ఐదుగురు గురువారం బయల్దేరారు. శుక్రవారం ఉదయం భద్రాచలం చేరుకుని సీతారామచంద్రస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. దీంతో ప్రయాణం చింతూరు మండలం మీదుగా సాగింది. మార్గమధ్యంలో సోకిలేరు వ్యూ పాయింట్ వద్ద ఆగారు. అప్పటికే పలువురు పర్యాటకులు సోకిలేరు వాగు నీటిలో స్నానం చేసున్నారు. అది చూసిన యువకులు కూడా వాగులో స్నానం చేయాలనుకున్నారు. ఈ క్రమంలో సాయికృష్ణ, నాగసాయి, నాగార్జున కూడా వాగులోకి దిగారు. నీటి ఉధృతికి సాయికృష్ణ కొట్టుకుపోయాడు. దీనిని గమనించిన అక్కడున్న పర్యాటకుల సహకారంతో సాయికృష్ణ మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చారు. అక్కడి నుంచి మిగిలిన నలుగురూ సాయికృష్ణ మృతదేహాన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి ఆటోలో తరలించారు. ఆసుపత్రి వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు.

మృత్యుంజయులు

- కెరటాల ఉధృతికి సముద్రంలో మునిగిపోయిన ఇద్దరు బాలురు
- మెరైన్ పోలీసుల సూచనతో కాపాడిన మత్స్యకారులు



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న మెరైన్ ఏఎస్ఐ మధు, హెచ్‌సీ శ్రీను

సర్పవరం జంక్షన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి నాడు సాయంత్రం సమయంలో ఆనందంగా గడిపేందుకు వెళ్లి సముద్రంలో స్నానానికి దిగి కెరటాల ఉధృతికి కొట్టుకుపోతున్న ఇద్దరు బాలురను మెరైన్ పోలీసులు కాపాడారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ రమణయ్యపేట శివారు గైగోలుపాడుకు చెందిన 16ఏళ్ల పిల్లి గణేష్, 17 ఏళ్ల షేక్ బషీర్ వలీ గురువారం మధ్యాహ్నం సూర్యారావుపేట బీచ్‌కు వెళ్లారు. కొద్దిసేపు ఆనందంగా గడిపిన తర్వాత సముద్రంలో స్నానానికి దిగారు. ఈ సమయంలో కెరటాల ఉధృతికి సముద్రంలో పడి ఇద్దరు మునిగిపోతున్నారు. వాకలపూడి మెరైన్ సీఐ రామోహ్మన్‌రెడ్డి ఆధ్వర్యంలో తీర ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న కాకినాడ మెరైన్ ఏఎస్ఐ మధు, హెడ్ కానిస్టేబుల్ శ్రీను గమనించారు. అక్కడే ఉన్న మత్స్యకారులను అప్రమత్తం చేయడంతో వారు సముద్రంలోకెళ్లి మునిగిపోతున్న గణేష్, బషీర్‌వలీలను కాపాడి ఒడ్డుకు తీసుకువచ్చి సపర్యలు చేశారు. బాలురు వివరాలను సేకరించిన ఏఎస్ఐ మధు తల్లిదండ్రులకు సమాచారం అందివ్వడంతో వారు బీచ్‌కు వచ్చారు. ఈసందర్భంగా పిల్లలు, తల్లిదండ్రులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. తమ పిల్లలను కాపాడిన పోలీసులు, మత్స్యకారులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ కస్టడీ నుంచి రిమాండ్‌కు శ్రీకాంత్

అమలాపురం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేదర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలానికి చెందిన దళిత వలంటీర్ జనుపల్లి దుర్గాప్రసాద్ హత్యకేసులో ప్రధాన నిందితుడైన పినిపే శ్రీకాంత్, రెండో నిందితుడు ధర్మేష్‌లను మూడు రోజుల పోలీస్ కస్టడీ అనంతరం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. కొత్తపేట డీఎస్పీ గోవిందరావు ఆధ్వర్యంలో గత నెల 30, 31, నవంబరు 1న అంబాజీపేట పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాదులు ఎండీ అజామ్, కుడుపూడి అశోక్ సమక్షంలో పోలీసులు నిందితులిద్దరినీ ప్రశ్నించారు. పోలీస్ కస్టడీ ముగియడంతో శుక్రవారం పోలీసులు అమలాపురం కోర్టులో హాజరుపరిచారు. శ్రీకాంత్‌కు నాలుగు రోజుల రిమాండ్ ఉండగా, ధర్మేష్‌కు మళ్లీ 14 రోజుల రిమాండ్‌ను కోర్టు విధించింది. దీంతో వారిని సెంట్రల్ జైలుకు తరలించారు.

మండపేట రూరల్ ఎస్ఐ సురేష్‌పై సస్పెన్షన్ వేటు

మండపేట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేట రూరల్ ఎస్ఐ డి.సురేష్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల 28న మండపేట మండలం ఏడిదలో ఒక ఇంట్లో బాణసంచా తయారు చేస్తుండగా ప్రమాదవశాత్తు పేలి ఒక వ్యక్తి మృతి చెందగా ముగ్గురికి గాయాలయ్యాయి. ఆ ఘటనకు ఎస్ఐ సురేష్ నిర్లక్ష్యమే కారణమంటూ సస్పెన్షన్ వేటు వేసినట్టు తెలిసింది. ఎటువంటి సంబంధం లేని ఎస్ఐను సస్పెండ్ చేయడాన్ని సహచర సిబ్బంది జీర్ణించుకో లేక పోతున్నారు. ఈ అంశం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది.

'ఇసుక ర్యాంపును తెరిచి ఉపాధి కల్పించాలి'

కలెక్టరేట్(కాకినాడ), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): జీవనాధారమైన ఇసుక ర్యాంపును తెరిచి తమకు ఉపాధి కల్పించాలని శ్రీవెంకటేశ్వర బోట్ మెన్స్ అసోసియేషన్ వర్కర్లు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహి ంచారు. పెదలంక గ్రామ నాయకులు మేడిశెట్టి చంటి, కార్మిక నాయకులు రాజశేఖర్, టేకుమూడి ఈశ్వరరావు, నాయకులు శ్రీను, ప్రకాశం ఉన్నారు.

'ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి పని చేయాలి'



రాజశేఖర్‌ను సత్కరిస్తున్న కూటమి నాయకులు

పిఠాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల మాదిరిగా కూటమి పార్టీలు కలిసికట్టుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి అంకితభావంతో పనిచేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కోరారు. పట్టణంలోని మున్సిపల్ కల్యాణమండపంలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికలపై కూటమి పార్టీల నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నదని తెలిపారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే వర్మ అధ్యక్షతన వహించారు. జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకట సూర్యనారాయణరాజు ఉన్నారు.

ఓటర్ల నమోదు పరిశీలన

కాకినాడ సిటీ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కాకినాడ టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్స్ ఓటర్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను శుక్రవారం పేరాబత్తుల రాజశేఖర్ పరిశీలించి మాట్లాడారు. ఈనెల 6లోగా ఉద్యోగ, ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు.

Ref. Coordn.3/ 2024, dated 31.10.2024.

O/o the District Election Authority, Kakinada District

NOTIFICATION-1(Revision)

[(See Rule 3(1)]

In exercise of the powers conferred by of sub-section (1) of section 3 of the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems Act, 1997, (Act 11 of 1997), the District Collector, Kakinada District hereby notifies the area of operation as specified in columns (6) and (7) of the table below.

Sl No	Name of the Irrigation System	Nature of the Irrigation Source	Name of WUA	Name of the Mandal	Name of the Village	Extent in acres
1	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.1 Y.R.P., Somavaram(Lift Scheme)	Kirlampudi	Somavaram	769.28
				Jaggampeta	Iripaka	740.38
				Kirlampudi	Krishnavaram	44.24
					Total:	1553.9
2	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.2 Y.R.P., Yeleswaram	Yeleswaram	Yeleswaram	736.16
					Yerravaram	320.83
					Total	1056.99
3	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.3 Y.R.P., Lingamparthi	Yeleswaram	Lingamparthi	1996.7
					Total	1996.7
4	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.4 Y.R.P., Bhadravaram	Yeleswaram	Bhadravaram	685.66
					Peravaram	666.92
					Eluru	295.02
					Total	1647.6
5	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.5 Y.R.P., Siripuram	Yeleswaram	Siripuram	1674.2
					Total	1674.2
6	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.6 Y.R.P. Gaddanapalli	Kirlampudi	Peddanapalli	239.84
				Yeleswaram	Velanka	385.63
				Kirlampudi	Jagapathinagaram	390.92
				Kirlampudi	Gaddanapalli	317.37
				Kirlampudi	Total:	1333.76
7	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.7 Y.R.P., Katravulapalli	Jaggampeta	Katravulapalli	1216.22
				Jaggampeta	Seethanagaram	184.81
					Total:	1401.03
8	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.8 Y.R.P., Jaggampeta	Jaggampeta	Ramavaram	880.38
				Jaggampeta	Jaggampeta	627.45
					Total	1507.83
9	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.9 Y.R.P. Burugupudi	Kirlampudi	Krishnavaram	303.77
				Kirlampudi	Burugupudi	883
				Jaggampeta	Palem	330
				Kirlampudi	Goneda	847.67
					Total:	2364.44
10	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.10 Y.R.P., Veeravaram	Kirlampudi	Veeravaram	1537
					Total	1537
11	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.11 Y.R.P., Thamarada	Kirlampudi	Thamarada	655
					S.Thimmapuram	641
					Srungarayunipalem	197
					Total:	1493
12	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.12 Y.R.P., Bhupalpatnam	Kirlampudi	Bhupalpatnam	582.28
					Geddanapalli	251.5
					Ramakrishnapuram	494
					Total:	1327.78
13	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.13 Y.R.P., Jagapathinagaram	Kirlampudi	Jagapathinagaram	199
				Kirlampudi	Peddanapalli	239.86
				Kirlampudi	Velanka	385.63
				Kirlampudi	Geddanapalli	317.37
				Kirlampudi	Chellangi	205.9
					Total:	1347.76
14	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.14 Y.R.P. Kirlampudi	Kirlampudi	Kirlampudi	1630
					Total	1630
15	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No. 15 Y.R.P., Mukkollu	Kirlampudi	Mukkollu	1113
				Kirlampudi	Rajupalem	607
					Total:	1720
16	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No. 16 Y.R.P., Tirupathi	Pithapuram	Tirupathi	675.28
				Peddapuram	Chadramampalli	261.29
				Peddapuram	Tatiparthi	352.79
				Samalkota	Chadalada	367.34
					Total	1656.7
17	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.17 Y.R.P. Mallam	Pithapuram	Mallam	1214.32
				Pithapuram	G.R.Palem & Samalkota	484.99
				Pithapuram	Virava	537.31
				Pithapuram	Jallauru	272.07
					Total	2508.69
18	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA NO.18 Y.R.P., Mangithurthi	Pithapuram	Mangithurthi	540.16
				Pithapuram	Tatiparthi	63.68
				Pithapuram	kolanka	712.56
				Pithapuram	Jamulapalli	374.5
					Total	1690.9
19	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.19 Y.R.P., Virawada	Pithapuram	Virawada	608.7
				Pithapuram	Jalluru	382.5
				Pithapuram	F.K.Palem	246.81
				Pithapuram	Somavaram	545.4
					Total	1783.39
20	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.20 Y.R.P., Kumarapuram	Pithapuram	Virawada	580.26
				Pithapuram	F.K.Palem	229.41
				Pithapuram	Kandarada	475.96
				Pithapuram	Kumarapuram	466.46
				Pithapuram	Chitrada	103
					Total	1855.09
21	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.21 Y.R.P., Pithapuram-I	Pithapuram	Pithapuram	1890.2
					Total	1890.2
22	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.22 Y.R.P., Pithapuram-II	Pithapuram	Kolanka	63.63
				Pithapuram	Agraharam	855.46
				Pithapuram	Veeraraghavapuram	630.8
				Pithapuram	Illindarada	253.38
					Total	1803.24
23	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.23 Y.R.P., Pithapuram-III	Pithapuram	Agraharam	336.34
				Pithapuram	Pithapuram	1445.2
					Total	1781.5
24	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.24 Y.R.P., P.Donthamuru	Pithapuram	B.Kothuru	162.72
				Pithapuram	Velduruthi	1241.23
				Pithapuram	P.Donthamuru	598.08
					Total	2002.03
25	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.25 Y.R.P., P.Rayavaram	Gollaprolu	B.Kothuru	425.29
				Pithapuram	P.Rayavaram	1623.45
					Total	2048.74
26	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.26 Y.R.P., Gollaprolu	Pithapuram	Gollaprolu	1022.89
				Pithapuram	Bhogapuram	955.49
				Pithapuram	Pithapuram	52.96
				Pithapuram	Illindaram	49.73
					Total	2081.07
27	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.27 Y.R.P., Kandrakota	Peddapuram	Turupupakala	190.76
				Peddapuram	Kandrakota	624.47
				Peddapuram	Marlava	344.86
				Peddapuram	Ullimeswaram	432.5
				Peddapuram	Sirivada	356.46
					Total	1949.05
28	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.28 Y.R.P., Kattamuru	Peddapuram	Kattamuru	1396.39
				Peddapuram	J.Thimmapuram	266.11
					Total	1662.5
29	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.29 Y.R.P., Peddapuram	Peddapuram	Gudivada	137.66
				Peddapuram	Peddapuram	1750.15
					Total	1887.81
30	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.30 Y.R.P., Pulimeru	Peddapuram	Divilli	450.85
				Peddapuram	Pulimeru	638.69
				Peddapuram	Gorinta	376.22
				Peddapuram	Vadlamuru	581.22
				Peddapuram	G.Ragampeta	469.78
					Total	2516.76

District Election Officer,
Collector & District Magistrate,
Kakinada, Kakinada District

మహిళాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, దీపం-2 పథకం ప్రారంభం





సర్పవరం: గ్యాస్ సిలిండర్ అందిస్తున్న ఎమ్మెల్యే నానాజీ, కాకినాడ సిటీ: గ్యాస్ సిలిండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే

సర్పవరం జంక్షన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మహిళాభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే దిశగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాలన అందిస్తున్నట్టు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. శుక్రవారం రమణయ్యపేట మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన దీపం-2 పథకంలో భాగంగా మహిళా లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబాతో కలిసి పంపిణీ చేశారు. నానాజీ మాట్లాడుతూ ఏడాదికి 3 సిలిండర్లను ఉచితంగా మహిళలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కుమారి, ఎంపీడీవోలు పసుపులేటి శ్రీనివాస్, మట్టపర్తి అనుపమ, ఎంఎస్‌వో మమత, కూటమి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, తాటికాయల వీరబాబు, పుల్ల శ్రీరాములు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అమలుచేస్తాం

పెద్దాపురం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలుచేసి తీరుతుందని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన దీపం-2 పథకం కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామ స్వామి (బాబు)తో కలిసి లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను, నగదు చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కూటమి నేతలు రాజాసూరిబాబు రాజు, విత్తనాల వెంకటరమణ, మేడిది శ్రీనివాస్, తహశీల్దార్ సీవెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దీపం పథకం ప్రజలకు వరం

పిఠాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): దీపం-2 పథకం ద్వారా సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు అందించడం పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు వరమని ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ అన్నారు. పిఠాపురం ఆర్టీసీ కాంప్లెక్సు వెనుక గల హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వద్ద టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మతో కలిసి దీపం-2 పథకం కింద ఏడాదికి 3 సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఉన్నారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల అందజేత

కాకినాడ సిటీ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): దీపం-2 పథకం ప్రారంభ కార్యక్రమంలో భాగంగా 28వ డివిజన్ సినిమారోడ్ నెల్లప్పన్న సెంటర్‌లో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర, నగర టీడీపీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు గుమ్మళ్ల చిన్న, రెడ్నం సత్తిబాబు, అమలకంటి బలరామ్ ముడే రాజబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

'గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి'

కార్పొరేషన్ (కాకినాడ), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో గృహాలు మంజూరైన లబ్ధిదారులు కొమరగిరి లేఅవుట్‌లో గృహనిర్మాణాలు పూర్తి చేసుకునేలా చూడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ టికె సుధాకర్ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో హౌసింగ్ పీడీ సత్యనారాయణతో కలిసి శుక్రవారం సమీక్షించారు. నగరపాలక కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్‌మేనేజర్ వెంకట్రాజు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

సర్పవరం జంక్షన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వృద్ధాప్యంలో కుటుంబ సభ్యుల నిరాదరణకు గురికారాదని రూ.3 వేలుండే పింఛన్ సొమ్ము రూ.4వేలుకు పెంచి వృద్ధులకు సీఎం చంద్రబాబు ఆర్థికభద్రత కల్పించారని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. శుక్రవారం వలసపాకల గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి, కూటమి నాయకులు జీని శ్రీనివాస్, సోడె మునలయ్య, పండు నాయుడు, పెరికల గౌతమ్, సలాది శ్రీనివాస బాబు పాల్గొన్నారు.

కార్పొరేషన్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కాకినాడ నగరపాలక సంస్థలో గురువారం రాత్రికి 97.5 శాతం పూర్తయిందని కాకినాడ అదనపు కమిషనర్ సుధాకర్ తెలిపారు.

12 ఫ్యాన్లు బహూకరణ

తాళ్లరేవు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): తాళ్లరేవు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు వత్సవాయి వల్లీబాబ జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ పేరయ్యరాజు ఆధ్వర్యంలో శుక్రవారం చొల్లంగి గురుకుల పాఠశాలకు 12సీలింగు ఫ్యాన్లు బహూకరించారు. తాళ్లరేవు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఆత్రేయగోదావరి నది వడ్డున కుళాయిలను ప్రారంభించారు. నిరుపేద విద్యార్థికి ట్యాబ్ అందించారు. పేదలకు ఉచిత భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ నేతలు శ్రీనివాసరెడ్డి, ధూళిపూడి వెంకటరమణ, నడింపల్లి వినోద్, కొప్పిశెట్టి బాబీ, ఏలూరి సూర్యనారాయణ పాల్గొన్నారు.

వలంటీర్ల ధర్నాలు

గొల్లప్రోలు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఉద్యోగభద్రత కల్పించాలని, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గొల్లప్రోలు తహశీల్దారు కార్యాలయం వద్ద వార్డు, గ్రామ వలంటీర్లు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సీఐటీయూ, వలంటీర్ల సంఘం నేతలు నందీశ్వరరావు, ఏ.ప్రకాష్, అప్పారావు, మల్లికాకుమారి, వీరరాఘవ, సత్య, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పెద్దాపురం: 5నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వలంటీర్లు స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సీఐటీయూ నాయకుడు సిరిపురపు శ్రీనివాస్, వలంటీర్ల యూనియన్ నాయకుడు కూనిరెడ్డి రవి, విజయ, శ్రీజ, కిరణ్, రమణమ్మ, నవీన్, దినేష్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

పిఠాపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పట్టణంలో షాపులు ముందు ఉన్న ఆక్రమణలు తొలగించుకోవాలని పిఠాపురం సీఐ శ్రీనివాస్ సూచించారు. ఉప్పాడ సెంటర్ నుంచి చర్చి సెంటర్ వరకూ షాపులు ముందు ఉన్న ఆక్రమణల తొలగింపును శుక్రవారం రాత్రి చేపట్టారు.ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఆక్రమణలు తొలగించాలన్నారు. ఆయన వెంట పట్టణ ఎస్ఐ మణికుమార్ తదితరులున్నారు.

షరీఫ్‌కు డీఈవో అభినందన

కాకినాడ అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో గతనెలలో తెనాలిలో నిర్వహించిన అండర్-14 చదరంగం పోటీల్లో కాకినాడ నారాయణ టెక్నో స్కూల్ విద్యార్థి షేక్ అబ్దుల్ ఖాదర్ షరీఫ్ రాష్ట్రస్థాయిలో మొదటిస్థానం సాధించి బంగారు పతకం దక్కించుకున్నాడు. డీఈవో రమేష్ కార్యాలయంలో శుక్రవారం అతడిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎల్.జార్జి, సంయుక్త కార్యదర్శి సునీల్, పాఠశాల ఏజీఎం రాఘవేంద్రరావు, అకడమిక్ డీన్ రమణారావు బషీర్ ఉన్నారు.

డే కేర్ సెంటర్ ప్రారంభం

జేఎన్టీయూకే, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వర్సిటీలోని నాగవల్లీ వసతి గృహంలోని డే కేర్ సెంటర్‌ను ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ శుక్రవారం పునఃప్రారంభించారు. ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్ గ్రీవెన్సెస్ ఇన్‌చార్జి డైరెక్టర్ యూవీ రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ కొవిడ్ తదితర కారణాల వల్ల తాత్కాలికంగా మూతపడిన డేకేర్ సెంటర్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. సీఈ వి.శ్రీనివాసులు, మాజీ వీసీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు,ఏఈఈలు సన్నీఫ్రాన్సిస్, నవీన్ ఉన్నారు.

నిర్లక్ష్యాన్ని సహించబోం : ఎమ్మెల్యే రాజప్ప



సమావేశంలో ప్రసంగిస్తున్న చినరాజప్ప

సామర్లకోట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట కుమార రామ భీమేశ్వరాలయంలో శనివారం నుంచి ప్రారంభం కానున్న కార్తీకమాస నెల రోజుల ఉత్సవాలకు వచ్చే భక్తులకు సేవలందించడంలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోమని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప దేవదాయ, వివిధ శాఖలకు చెందిన అధికారులను హెచ్చరించారు. భీమేశ్వరాలయం ఆవరణలో శుక్రవారం ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజప్ప మాట్లాడుతూ కోనేరు పుష్కరిణిలో గోదావరి జలాలు నింపే కార్యక్రమం జరుగుతుందని అయితే గోదావరి కాలువలో మహాశివరాత్రి, కార్తీకమాస నెల రోజులలోనూ మురికినీరు సరఫరా అవుతుండడం అత్యంత విచారకరమన్నారు. అయినా ఆయా శాఖలు ప్రత్యేకశ్రద్ధ కనబర్చి కలుషిత జలాలు విడుదల కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల మనోభావాలకు ముప్పు వాటిల్లే రీతిలో అధికారులు, సిబ్బంది వ్యవహరించరాదని ఈ విషయంలో అర్చకులకు అదనపు సిబ్బందిని సైతం నియమించాలని ఈవోను రాజప్ప ఆదేశించారు. వైద్యఆరోగ్య సిబ్బంది 24 గంటల పాటు ఆలయం వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు మాట్లాడుతూ ఆలయ ఈవో అధికారి సమయపాలన పాటించకపోవడం వల్ల ఆలయంలో ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియడం లేదని ఆరోపించారు. ఆలయ కోనేరు పుష్కరిణిలో నీటి నిల్వల ఎంత మేర పెట్టారో రాజప్ప పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జి వెంకటరమణ, భీమేశ్వరా అన్నదాన ట్రస్ట్ ప్రతినిధి బిక్కిన పరమేశ్వర సాయి సత్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షులు కంటే జగదీష్‌మోహన్, భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు భీమేశ్వర స్వామి, బాలాత్రిపుర సుందరి అమ్మవార్లను ఎమ్మెల్యే దర్శించి ప్రసాదాలు స్వీకరించారు.

'ప్రజా సమస్యలను విస్మరిస్తున్న కేంద్రం'

కొత్తపల్లి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు అన్నారు. కొత్తపల్లిలో గురువారం జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. డిసెంబరు 4న విజయవాడలో లిబరేషన్ ఆధ్వర్యంలో జరిగే ప్రజాహక్కుల సభను విజయవంతం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గొడుగు సత్యనారాయణ, మహిళా సంఘ జిల్లా అధ్యక్షురాలు శీలం అప్పలరాజు, నాయకులు ఏసురత్నం, లోవకుమారి, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మహోన్నతుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి'



దేవులపల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న తహశీల్దార్

సామర్లకోట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలుగు చలన చిత్ర రంగా నికి సుమధుర గేయాలను అందించిన మహాకవి, మహోన్నతుడు దేవులపల్లి కృష్ణశాస్త్రి చిరస్మరణీయుడని సామర్లకోట తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి అన్నారు. కృష్ణశాస్త్రి 127వ జయంతి వేడుకలు ఆయన స్వగ్రామమైన రావువారి చంద్రంపాలెం గ్రామంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి మండలపరిషత్ పాఠశాల ఆవరణలో ఆయన విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ కార్యదర్శి శీలామంతుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ హాజరై దేవులపల్లి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో ఘన సత్కారాలు అందుకున్న దేవులపల్లి మనప్రాంతానికి చెందిన వారుకావడం మనం ఎంతో గర్వించ దగ్గ విషయన్నారు. సర్పంచ్ చీమల భవాని, డేగల బూరిబాబు, తలాటం బాబులు, దమ్మాల బాబ్జీ, పేరాబత్తుల నాగేశ్వరరావు, తలారి సూరిబాబు, గొర్రెల అచ్చారావు, గంగబాబు, సూరిబాబు, తదితర ఉపాధ్యాయులు కృష్ణశాస్త్రి విగ్రహానికి పుష్పాభిషేకం చేశారు.

సర్పవరం జంక్షన్: కాకినాడ బోట్‌క్లబ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ దేవులపల్లి కృష్ణశాస్త్రి 127వ జయంతి పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అరసం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బరాజు, పద్మజవాణిలు తదితరులు ఉన్నారు.

'హెల్మెట్‌తో ప్రాణాలకు రక్షణ'

కాకినాడ క్రైం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రహదారి భద్రతా నిబంధనలపై ప్రతిఒక్కరూ అవగాహన చేసుకోవాలని, హెల్మెట్ ధరించడంతో ప్రాణాలు కాపాడుకోవచ్చని కాకినాడ ట్రాఫిక్ సీఐలు రమేష్, డి.రామారావు అన్నారు. రమణయ్యపేట మున్సిపల్ హైస్కూల్లో రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్‌పై విద్యార్థులకు శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. రోడ్డు సేఫ్టీ, రహదారి నిబంధనలపై అవగాహన చేసుకోవాలన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కాకినాడ రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం తూరంగి శివాలయం సమీపంలో పేకాట స్థావరంపై ఇంద్రపాలెం పోలీసులు దాడి చేసి 9మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.2,15,700 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎం.వీరబాబు తెలిపారు. పేకాటలో పట్టుబడిన వారందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు.

బెల్ట్ షాప్ వద్ద వివాదం

సర్పవరం జంక్షన్, నవంబరు 1: కాకినాడ రూరల్ హార్బర్ పేటలో అనధికారికంగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాప్ వద్ద శుక్రవారం సాయంత్రం వివాదం జరిగింది. మత్స్యకారుడు అప్పారావుకు ఎమ్మార్పీ రేటుకంటే అదనంగా రూ.10లు వసూలు చేయడంపై నిర్వాహకులను ప్రశ్నించాడు. దాంతో నిర్వాహకులు, మందుబాబుల మధ్య మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీయడంతో అప్పారావు చొక్కా చిరిగిపోవడంతో మరింత గొడవ జరిగింది. దెబ్బలు తగిలిన మత్స్యకారుడ్ని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయమై ఎక్సైజ్ అధికారులు విచారణ నిర్వహించి దుకాణం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు డిమాండ్ చేశారు.





పొట్టి శ్రీరాములుకు నివాళి

గండేపల్లి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్శిటీ గ్రంథాలయ విభాగం నాలెడ్జ్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్ చాన్సలర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

అర్హులందరికీ ఉచితంగా మూడు సిలిండర్లు



లబ్ధిదారులకు సిలిండర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి

రంపచోడవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా లబ్ధిదారులకు సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి ఆమెతో పాటు ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టాయన్నారు. మొదటి విడతగా గ్యాస్ నవంబరు-మార్చి వరకు పంపిణీ చేస్తారన్నారు. కొత్త రేషన్ కార్డులు, పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో 75,689 గ్యాస్ కనెక్షన్లకు 59,903 మందిని అర్హులుగా గుర్తించారు. సబ్సిడీని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె.బాలకృష్ణ, ఎంపీటీసీ వి.లక్ష్మి, జీసీసీ డీఎం జి.పార్వతీశ్వరరావు, తహసీల్దారు ఏవీఎస్ సత్యనారాయణ, ఎంపీడీవో ఎస్.శ్రీనివాసదొర, ఏఎస్‌వో విజయభాస్కర్, టీడీపీ నాయకులు అడబాల బాపిరాజు, కారం సురేష్‌బాబు, వై.నిరంజనీదేవి, అనంతమోహన్, కారం సింహాచలం, పండా చెల్లన్నదొర, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

రంపచోడవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులకు ఒకటో తేదీనే పింఛన్లు అందజేస్తున్నామని ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. శుక్రవారం ఆమె స్థానిక ఎస్టీ కాలనీలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.శ్రీనివాసుదొర, టీడీపీ నాయకులు పి.అనంతమోహన్, వై.నిరంజనీదేవి, కె.చక్రపాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవీపట్నం: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శుక్రవారం మండలంలో 90 శాతం పూర్తయినట్టు ఎంపీడీవో రత్నకుమారి తెలిపారు. దేవీపట్నం, పూడిపల్లి, కొండమొదలు, చొప్పకొండ, ఇందుకూరుపేట, ఇందుకూరు గ్రామాల్లో 4,300 పింఛన్లకు గాను సుమారు 3,900 పంపిణీ చేసినట్టు ఆమె చెప్పారు.



మోతుగూడెంలో...



వీఆర్ పురంలో...

ఆనందోత్సాహాలతో దీపావళి

వీఆర్ పురం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళిని మండల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఉదయం నుంచీ ఉపవాసం ఉండి మధ్యాహ్నం మూడు గంటలు దాటిన తర్వాత పురోహితులతో పూజలు జరిపించుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఇళ్ల ముందు రంగవల్లులు తీర్చిదిద్ది దీపాలు వెలిగించి కుటుంబసమేతంగా టపాసులు కాల్చారు.

మోతుగూడెంలో...

దీపావళిని జెన్‌కో ఉద్యోగులు, మోతుగూడెం గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. లక్ష్మీదేవికి పూజలు చేసి అనంతరం టపాసులు కాల్చారు. పిల్లలు, పెద్దలు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు.

ఇళ్ల మధ్యలో మద్యం దుకాణాల ఏర్పాటుపై నిరసన



రాజవొమ్మంగి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇళ్ల మధ్యలో మద్యం దుకాణం ఏర్పాటుపై విద్యనగర్ ప్రాంతవాసులు శుక్రవారం రాత్రి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం షాపులకు అనుమతివ్వగా రాజవొమ్మంగి మండలానికి రెండింటిని అధికారులు కేటాయించారు. సుమారు రెండు వారాల పాటు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భవనాలలో తాత్కాలికంగా మద్యం షాపులు ఏర్పాటు చేసుకున్న యజమానులు ప్రస్తుతం శాశ్వత భవనాల కోసం చూస్తున్నారు. రాజవొమ్మంగి విద్య నగర్‌లో ఓ ఇంటిని మద్యం షాపు యజమాని అద్దెకు తీసుకున్నాడు. అడిగితే ఇక్కడే పెడతాం అని చెపుతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసి రోడ్డెక్కారు. ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం ఎలా ఏర్పాటు చేస్తారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపు ఏర్పాటు చేసే ఇంటి ముందు నిరసన తెలిపారు.

గతంలో సర్పంచ్ గొల్లపూడి రమణి దృష్టికి తమ సమస్యను తీసుకొని వెళితే ఈ ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుకు అనుమతి ఇవ్వబోమని తెలిపారు. ప్రస్తుతం నిర్వాహకులు ఇక్కడే మద్యం దుకాణం ఏర్పాటు చేస్తాం... మీ అనుమతి అవసరం లేదని చెప్తున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామ శివారులో మద్యం షాపు ఏర్పాటు చేసుకోవాలని, అధికారులు ప్రజాప్రతినిధులు కూడా తమ సమస్యను అర్థం చేసుకోవాలని కోరుతున్నారు. మద్యం బాటిళ్ల లోడ్ రాత్రి ఏ సమయానికి వచ్చినా తమ ప్రాంతంలో అన్‌లోడ్ చేసేందుకు అనుమతివ్వబోమని గ్రామస్థులు తేల్చి చెప్పారు.

చింతూరులో సత్యదీక్షాపరులకు మాలలు అందజేత



చింతూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): హిందూ ధర్మ పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చింతూరులో అన్నవరం సత్యనారాయణ స్వామి భక్తులకు దీక్షా మాలలు అంజేశారు. 30 మందికి ఒక్కొక్కరికి రెండేసి జతల వస్త్రాలు, దీక్షా మాలలు, స్వామివారి చిత్రపటం, పూజా విధాన పుస్తకాలను అడ్డతీగలకు పవనగిరి ట్రస్టు స్థాపకుడు తణుకు వెంకటరామయ్య ఉచితంగా అందజేశారు. హిందూ ధర్మ పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు పయ్యాల నాగేశ్వరరావు, బి. పోతురాజు, భాస్కర్‌స్వామి, బాలాజీస్వామి, నరెడ్ల సూర్యచంద్రరావు పాల్గొన్నారు.

రంపచోడవరం డీఎస్పీగా సాయి ప్రశాంత్



రంపచోడవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం డీఎస్పీగా జి.సాయిప్రశాంత్ గురువారం బాధ్యత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేహౌండ్స్‌లో పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చానన్నారు. గంజాయిపై రవాణాపై ప్రత్యేక దృష్టిసారించి నివారణకు చర్యలు చేపడతామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్‌ఐలు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చారు.

చీరకు దీపం అంటుకుని మహిళకు తీవ్ర గాయాలు

రాజవొమ్మంగి నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాతంగి గ్రామానికి చెందిన గుర్రపల్లి సరస్వతి (55) దీపావళి నాడు కిరాణా షాపు ఆవరణలో దీపాలు వెలిగించింది. ఈ క్రమంలో దీపం నుంచి వచ్చిన నిప్పురవ్వల కారణంగా చీర కొంగు అంటుకుంది. దానిని పక్కకు తీసే ప్రయత్నంలో పక్కనే ఉన్న పెట్రోలు సీసాకు మంటలు వ్యాపించాయి. మంటలు చుట్టుముట్టడంతో ఆమె తీవ్ర గాయలపాలైంది. కిరాణా షాపు లోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు మంటలను అదుపుచేసి సరస్వతిని ప్రైవేటు వాహనంలో ఏలేశ్వరం ఆసుపత్రికి, అక్కడి నుంచి కాకినాడ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్టు జడ్డంగి ఎస్‌ఐ చిన్నబాబు చెప్పారు.

ఉపాధ్యాయులకు 'తరల్' శిక్షణ

వై.రామవరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు తరల్ మెథడాలజీపై యార్లగడ్డ స్కూల్ కాంప్లెక్స్‌లో ఉపాధ్యాయులకు శుక్రవారం రెండో విడత శిక్షణ ఇస్తున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కృత్యాధార పద్ధతిలో విద్యా బోధనకు మెళకువలు నేర్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలన్నారు. సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులకు ప్రారంభ స్థాయి, అక్షర స్థాయి, పదాల స్థాయి వ్యాఖ్యాలు, పేరా స్థాయిల్లో బోధనాభ్యసన మెరుగుపరచాలన్నారు. ఎంఈవో తాతబ్బాయిదొర పర్యవేక్షణలో ఇచ్చిన శిక్షణలో కమ్యూనిటీ రిసోర్స్‌పర్సన్లు నెరం వెంకటరమణ, బేలెం నూకరాజు, ముర్ల సత్యనారాయణ, సీఆర్టీలు రాజ్‌కుమార్‌రెడ్డి, ఆనంద్, బుల్లిదొర తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

హామీలు నెరవేరుస్తున్న ప్రభుత్వం

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



జగ్గంపేటలో గ్యాస్ సిలిండర్లు అందజేసిన నెహ్రూ

జగ్గంపేట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చూస్తూ ముందుకెళ్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ఒకటైన దీపం 2.0 పథకాన్ని జగ్గంపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు అందించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లిశాల వద్ద 225 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, అత్తులూరి నాగబాబు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కామినేని జయశ్రీ ఉన్నారు.

గండేపల్లి: గండేపల్లి తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన దీపం పథకం గ్యాస్ సిలెండర్ల పంపిణీ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై సిలెండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నాతి బుజ్జి, టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, యువ నాయకులు జాస్తి వసంత్, కందుల చిట్టిబాబు, వెలమాటి కాశీ, బొల్లంరెడ్డి రామకృష్ణ ఉన్నారు.

భారం తగ్గించేందుకు చర్యలు

ప్రత్తిపాడు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఉచిత గ్యాస్ పథకంలో రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి పేద వర్గాలకు చెందిన మహిళల వంటింటి భారం తగ్గించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద దీపం పథకం 2లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడుతూ సందేహాల నివృత్తి కోసం 1976 టోల్ ఫ్రీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్తిపాడు వైష్ణవ దేవి ఇండెన్ గ్యాస్ అధినేత వడ్డాది ప్రసాద్, సింధు ఇండెన్ గ్యాస్ అధినేత కాపారపు రాజబాబు, తహశీల్దార్ ఎం సూర్యప్రభ, ఎంపీడీవో ఎంవీఆర్ కుమార్‌బాబు, జనసేన ఇన్‌చార్జి వరుపుల తమ్మయ్యబాబు, కొమ్ముల కన్నబాబు, అమరాది వెంకట్రావు, సింగిలిదేవ్ సత్తిరాజు, మంతెన శ్రీను, సుబ్బారావు ఉన్నారు.

క్విజ్ పోటీల్లో 'శ్రీ ప్రకాష్' విద్యార్థుల ప్రతిభ

తుని రూరల్, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఆర్బీఐ 90 క్విజ్ రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఆర్బీఐ 90వ వార్షికోత్సవం సందర్భంగా అండర్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్ స్క్రీనింగ్ పరీక్షలో ఏపీ నుంచి సెలెక్ట్ అయి విజేతగా నిలిచారు. స్పేసెస్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న కుమారి, ఎన్.దేవి, జి.సత్య రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచినందుకు నిర్వాహకులు రూ.1.25లక్షల నగదు బహుమానం, ప్రశంసాపత్రాలు అందదజేశారు. కళాశాల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, విద్యార్థులను అభినందించి ఒకొక్కరికి రూ.5 వేల చెక్కును బహూకరించారు. కళాశాల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

నేడు రావికంపాడులో క్రీడాకారుల ఎంపిక

తొండంగి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రాతిపదికగా శనివారం రావికంపాడు ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు బి.ప్రసాదరావు తెలిపారు. అండర్ 14,17 విభాగంలో బాలురు, బాలలికలకు రోప్‌స్కిప్పింగ్, మాల్కమ్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు.

పింఛన్ల పంపిణీ

ప్రత్తిపాడు, నవంబరు1(ఆంధ్రజ్యోతి): సంక్షేమం- అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. శుక్రవారం ఆమె ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రారంభించి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, యాళ్ళ జగదీష్, అంబటి రాంబాబు, శెట్టిమంతుల వీరబాబు,పోలిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరం: పెద్దనాపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వృద్ధులు, దివ్యాగులకు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అందజేశారు. సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. టీడీపీ నాయకులు సుంకర సత్తిబాబు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

దీపావళి రోజున ఇరువర్గాల మధ్య ఘర్షణ

జగ్గంపేట, నవంబరు1(ఆంధ్రజ్యోతి): దీపావళి రోజున టపాసులు కాల్చే విషయంలో ఇరువర్గాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. రాజపూడికి చెందిన అప్పలస్వామి ఇంటి ముందు అదే గ్రామానికి చెందిన చెందిన కుమార్ అనే వ్యక్తి టపాసులు కాల్చాడు. చిన్న పిల్లలు ఇంట్లో ఉన్నారని, ఇంటి ముందు టపాసులు కాల్చవద్దని అప్పలస్వామి చెప్పాడు. దీంతో ఇద్దరి మధ్య మాటమాట పెరిగి వివాదం జరిగింది. దీనితో ఇరువర్గాలు గొడవపడి రాళ్లు, కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. దీనిపై జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

సైబర్ నేరాలతో అప్రమత్తం : డీఎస్పీ

ఏలేశ్వరం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ శ్రీహరి రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలునందు స్పార్క్ ఫౌండేషన్, పర్యావరణ పరిరక్షణ సమితి సంయుక్తంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఎస్పీ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ హాజరై ఏలేశ్వరాన్ని ఆదర్శ ఆవిష్కరణ గ్రామంగా తీర్చిదిద్దడానికి రూపొందించిన లోగోను ఆవిష్కరించారు. రాష్ట్రంలో ఏలేశ్వరాన్ని కేంద్ర బిందువుగా తీసుకుని సైన్స్, టెక్నాలజీ సైబర్ సెక్యూరిటీ అందుబాటులోకి తెచ్చేందుకు స్పార్క్ కృషి చేయడం అభినందనీయమన్నారు. పలువురికి శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో సీఐ సూర్య అప్పారావు, ఎస్ఐ రామలింగేశ్వరావు, స్పార్క్ సంస్థ చైర్మన్ సాయి సందీప్, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయితీ చైర్ పర్సన్ అలమండ సత్యవతి తదితరులు ఉన్నారు.

Ref. Coordn.3/ 2024, dated 31.10.2024.

O/o the District Election Authority, Kakinada District

NOTIFICATION-1(Revision)

[(See Rule 3(1)]

In exercise of the powers conferred by of sub-section (1) of section 3 of the Andhra Pradesh Farmers' Management of Irrigation Systems Act, 1997, (Act 11 of 1997), the District Collector, Kakinada District hereby notifies the area of operation as specified in columns (6) and (7) of the table below.

Sl No	Name of the Irrigation System	Nature of the Irrigation Source	Name of WUA	Name of the Mandal	Name of the Village	Extent in acres
1	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.1 Y.R.P., Somavaran(Lift Scheme)	Kirlampudi	Somavaram	769.28
				Jaggampeta	Iripaka	740.38
				Kirlampudi	Krishnavaram	44.24
					Total:	1553.9
2	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.2 Y.R.P., Yeleswaram	Yeleswaram	Yeleswaram	736.16
					Yerravaram	320.83
					Total	1056.99
3	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.3 Y.R.P., Lingamparthi	Yeleswaram	Lingamparthi	1996.7
					Total	1996.7
4	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.4 Y.R.P., Bhadravaram	Yeleswaram	Bhadravaram	685.66
					Peravaram	666.92
					Eluru	295.02
					Total	1647.6
5	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.5 Y.R.P., Siripuram	Yeleswaram	Siripuram	1674.2
					Total	1674.2
6	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.6 Y.R.P. Gaddanapalli	Kirlampudi	Peddanapalli	239.84
				Yeleswaram	Velanka	385.63
				Kirlampudi	Jagapathinagaram	390.92
				Kirlampudi	Gaddanapalli	317.37
				Kirlampudi	Total:	1333.76
7	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.7 Y.R.P., Katravulapalli	Jaggampeta	Katravulapalli	1216.22
				Jaggampeta	Seethanagaram	184.81
					Total:	1401.03
8	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.8 Y.R.P., Jaggampeta	Jaggampeta	Ramavaram	880.38
				Jaggampeta	Jaggampeta	627.45
					Total	1507.83
9	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.9 Y.R.P. Burugupudi	Kirlampudi	Krishnavaram	303.77
				Kirlampudi	Burugupudi	883
				Jaggampeta	Palem	330
				Kirlampudi	Coneda	847.67
					Total:	2364.44
10	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.10 Y.R.P., Veeravaram	Kirlampudi	Veeravaram	1537
					Total	1537
11	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.11 Y.R.P., Thamarada	Kirlampudi	Thamarada	655
					S.Thimmapuram	641
					Srungarayunipalem	197
					Total:	1493
12	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.12 Y.R.P., Bhupalpatnam	Kirlampudi	Bhupalpatnam	582.28
					Geddanapalli	251.5
					Ramakrishnapuram	494
					Total:	1327.78
13	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.13 Y.R.P., Jagapathinagaram	Kirlampudi	Jagapathinagaran	199
				Kirlampudi	Peddanapalli	239.86
				Kirlampudi	Velanka	385.63
				Kirlampudi	Geddanapalli	317.37
				Kirlampudi	Chellangi	205.9
					Total:	1347.76
14	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.14 Y.R.P. Kirlampudi	Kirlampudi	Kirlampudi	1630
					Total	1630
15	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No. 15 Y.R.P., Mukkollu	Kirlampudi	Mukkollu	1113
				Kirlampudi	Rajupalem	607
					Total:	1720
16	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No. 16 Y.R.P., Tirupathi	Pithapuram	Tirupathi	675.28
				Peddapuram	Chadramampalli	261.29
				Peddapuram	Tatiparthi	352.79
				Samalkota	Chadalada	367.34
					Total	1656.7
17	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.17 Y.R.P. Mallam	Pithapuram	Mallam	1214.32
				Pithapuram	G.R.Palem & Samalkota	484.99
				Pithapuram	Virava	537.31
				Pithapuram	Jallauru	272.07
					Total	2508.69
18	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA NO.18 Y.R.P., Mangithurthi	Pithapuram	Mangithurthi	540.16
				Pithapuram	Tatiparthi	63.68
				Pithapuram	kolanka	712.56
				Pithapuram	Jamulapalli	374.5
					Total	1690.9
19	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.19 Y.R.P., Virawada	Pithapuram	Virawada	608.7
				Pithapuram	Jalluru	382.5
				Pithapuram	F.K.Palem	246.81
				Pithapuram	Somavaram	545.4
					Total	1783.39
20	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.20 Y.R.P., Kumarapuram	Pithapuram	Virawada	580.26
				Pithapuram	F.K.Palem	229.41
				Pithapuram	Kandarada	475.96
				Pithapuram	Kumarapuram	466.46
				Pithapuram	Chitrada	103
					Total	1855.09
21	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.21 Y.R.P., Pithapuram-I	Pithapuram	Pithapuram	1890.2
					Total	1890.2
22	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.22 Y.R.P., Pithapuram-II	Pithapuram	Kolanka	63.63
				Pithapuram	Agraharam	855.46
				Pithapuram	Veeraraghavapuram	630.8
				Pithapuram	Illindarada	253.38
					Total	1803.24
23	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.23 Y.R.P., Pithapuram-III	Pithapuram	Agraharam	336.34
				Pithapuram	Pithapuram	1445.2
					Total	1781.5
24	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.24 Y.R.P., P.Donthamuru	Pithapuram	B.Kothuru	162.72
				Pithapuram	Velduruthi	1241.23
				Pithapuram	P.Donthamuru	598.08
					Total	2002.03
25	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.25 Y.R.P., P.Rayavaram	Gollaprolu	B.Kothuru	425.29
				Pithapuram	P.Rayavaram	1623.45
					Total	2048.74
26	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.26 Y.R.P., Gollaprolu	Pithapuram	Gollaprolu	1022.89
				Pithapuram	Bhogapuram	955.49
				Pithapuram	Pithapuram	52.96
				Pithapuram	Illindarum	49.73
					Total	2081.07
27	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.27 Y.R.P., Kandrakota	Peddapuram	Turupupakala	190.76
				Peddapuram	Kandrakota	624.47
				Peddapuram	Marlava	344.86
				Peddapuram	Ullimeswaram	432.5
				Peddapuram	Sirivada	356.46
					Total	1949.05
28	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.28 Y.R.P., Kattamuru	Peddapuram	Kattamuru	1396.39
				Peddapuram	J.Thimmapuram	266.11
					Total	1662.5
29	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.29 Y.R.P., Peddapuram	Peddapuram	Gudivada	137.66
				Peddapuram	Peddapuram	1750.15
					Total	1887.81
30	Yeleru Reservoir Project (Major)	Major Irrigation - Yeleru Irrigation System	WUA No.30 Y.R.P., Pulimeru	Peddapuram	Divilli	450.85
				Peddapuram	Pulimeru	638.69
				Peddapuram	Gorinta	376.22
				Peddapuram	Vadlamuru	581.22
				Peddapuram	G.Ragampeta	469.78
					Total	2516.76

District Election Officer,
Collector & District Magistrate,
Kakinada, Kakinada District